


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 447 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 28 జూలై 2025 | వెల : 4/-


# వడివడిగా అడుగులు



- హైదరాబాద్ రీజినల్ రింగ్ రైల్వే లైన్ ప్రాజెక్ట్‌లో కీలక అడుగు!
- ఆర్ఆర్ఆర్ వెంబడి రైల్వే లైను ఏర్పాటుకు కృషి
- రీజినల్ రింగ్ రైల్వే లైన్ కోసం అధికారుల కసరత్తు
- సమగ్రంగా పరిశీలిస్తున్న రైల్వే అధికారులు

హైదరాబాద్

హైదరాబాద్ రూపురేఖలు మార్చే రీజినల్ రింగ్ రైల్వే లైన్ ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఊతమిచ్చే హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు వెంబడి రీజినల్ రింగ్ రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా ఉండడంతో దీనిపై వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇటీవల ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రీజినల్ రింగ్ రైల్వే లైన్ రాష్ట్రానికి ఎంతో అవసరమని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆర్ఆర్ఆర్ వెంబడి రైల్వే లైను ఏర్పాటు చేస్తే రవాణా - మిగతా3లో



## సీఎం రమేష్‌ను తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా?

- బండి సంజయ్ సవాల్!
- కవిత విచారణ ఆపేస్తే బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తామన్నది నిజం కాదా?
- మాల్దీవులు, అమెరికా ఎలా వెళ్లారో, ఎందుకు వెళ్లారో చెప్పమంటారా?
- కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా సీఎం రమేశ్‌ను కరీంనగర్‌ను తానే తీసుకొస్తా

హైదరాబాద్

తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. కంచె గచ్చిబౌలి భూముల కేంద్రంగా మొదలైన రాజకీయ రచ్చ కోవర్టు రాజకీయాలు, డైవర్ట్ పాలిటిక్స్ అంటూ నెక్ట్స్ లెవల్‌కి వెళ్లాయి. కేటీఆర్ వర్సెస్ సీఎం రమేశ్ ఎపిసోడ్ మరో మలుపు తిరిగింది. ఇద్దరి మధ్యలోకి తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంట్రీ ఇచ్చారు. రావడం రావడంతోనే కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్ విసిరారు. సీఎం రమేష్‌ను కరీంనగర్‌కు - మిగతా3లో




## మాకు అంతా ఇక మంచే... మాతోశ్రీకి రాజ్ రాకపై ఉద్ధవ్

- ఆరేళ్ల తర్వాత మాతోశ్రీకి రాజ్ ఠాక్రే రావడం ఇదే మొదటిసారి.
- చాలాకాలం తర్వాత తాము కలుకున్నాం
- ఇద్దరూ ఎక్కడైతే పెరిగి పెద్దవాళ్లమయ్యామో అక్కడ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది



## దేశంలోనే పేద రైతు..

- వార్షిక ఆదాయం రూ.3గా ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ
- ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్
- ఈ ఇన్‌కమ్ సర్టిఫికెట్‌పై విమర్శలు రావడంతో సంబంధిత అధికారులు స్పందించారు
- 'క్లరికల్ ఎర్రర్' వల్ల ఇలా జరిగిందని వివరణ



## ఆగస్టు 23 నాటికి సలహాలు, సూచనలు పంపండి

- ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్ డే
- మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ కీలక వ్యాఖ్యలు
- భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారని
- ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయి
- అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణం

## వైతరణి ఉగ్రరూపం : వరద బెడద

- ఉప్పొంగుతున్న నదులు
- రాష్ట్రానికి వరద బెడద
- విస్తారంగా కురుస్తున్న వర్షాలు
- అంతకంతకూ పెరుగుతున్న నీటిమట్టం
- అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం



## వెలుగు చూస్తున్న టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాల అక్రమాలు

- సంచలనంగా టెస్ట్ తెలుగు రాష్ట్రాల్లో ట్యూబ్ బేబీ కేంద్రాల నిర్వాకం
- సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రం అక్రమాలపై ఇప్పటికే పోలీసులు కొరడా
- తాజాగా ఇండియన్ స్పర్మ్ టెక్‌పై గోపాలపురం పోలీసుల దాడులు



# ఇరకాటంలో స్థానిక సంస్థల ఎన్నికలు?

- గ్రూప్ 1 ఫలితాలు ఎంత పనిచేశాయ్
- రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు దశల్లో నిర్వహించనున్న సంగతి తెలిసిందే
- ఈ నేపథ్యంలో 144 మండల పరిషత్ అభివృద్ధి అధికారు (ఎంపీడీవో)ల పోస్టులు ఇప్పటికీ ఖాళీగానే ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది
- కొత్తగా ఏర్పడిన 32 మండలాలకు సైతం ఇప్పటి వరకు ఎంపీడీవో పోస్టులు మంజూరు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు దశల్లో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 144 మండల పరిషత్ అభివృద్ధి అధికారు (ఎంపీడీవో)ల పోస్టులు ఇప్పటికీ ఖాళీగానే ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. కొత్తగా ఏర్పడిన 32 మండలాలకు సైతం ఇప్పటి వరకు ఎంపీడీవో పోస్టులు మంజూరు కాలేదు. ఈ పోస్టులన్నింటినీ గ్రూపు 1 ద్వారా భర్తీ చేయాల్సి ఉంది. అయితే కేసుల నేపథ్యంలో ఈ పోస్టుల భర్తీ ప్రక్రియలో జాప్యం నెలకొంది. టీజీపీఎస్సీ గ్రూప్ 1 రాత పరీక్ష ముగిసినప్పటికీ ఫలితాలు ఇప్పటి వరకు విడుదల కాలేదు. మరోవైపు స్థానిక ఎన్నికల దృష్ట్యా ఎంపీడీవో పోస్టులు ఖాళీగా ఉండరాదని ఎన్నికల సంఘం చెప్పడం.. ఇరకాటంలో పడేసింది. దీంతో చేసేదిలేక కొత్త నియామకాలు - మిగతా3లో

# కేసీఆర్ మళ్లీ సీఎం అయ్యాక మన కష్టాలు తీరుతాయి

- 'తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది. ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదు.
- లంకె బిందెలు కాదు.. ప్రభుత్వాన్ని నడిపేందుకు దమ్ము ఉండాలి
- సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సెటైర్లు
- కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రూ.70 వేల కోట్లు రైతుబంధు వేసిన నాయకుడు కేసీఆర్
- అదే కాంగ్రెస్ పాలనలో ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే రైతుబంధు పడుతుంది



హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ సీఎం అయ్యాక కష్టాలు పోతాయని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మాట్లాడారు. 'తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది. ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదు. కేసీఆర్ మళ్లీ సీఎం అయ్యాక మన కష్టాలు తీరుతాయి. పలు పార్టీలకు చెందిన నేతలు బీఆర్ఎస్.. బీజేపీలో కలుస్తుందని ఏదోదో మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఎక్కడికి పోదు.. తెలంగాణ - మిగతా3లో

# ఆగస్టు 23 నాటికి సలహాలు, సూచనలు పంపండి

**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్ డే సందర్భంగా ప్రజలు సలహాలు, సూచనలు పంపాలని పిలుపునిచ్చారు. ఇందుకు నమో యాప్‌ను వాడుకోవాలన్నారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారని మోదీ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ 124వ మన్‌కీ బాత్ కార్యక్రమం నేడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో మోదీ.. ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఇటీవల శుభాన్ను శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో, గర్వంతో నిండిపోయిందని పేర్కొన్నారు. చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలు సైతం



స్పేస్ సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇన్‌స్పైర్ మనక్ అభియాన్ గురించి మాట్లాడారు. ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమమని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది చేరారన్నారు. భారత్‌లో ఐదేళ్ల క్రితం దేశంలో 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. దీన్ని ఎలా జరుపుకుంటారు? కొత్త ఆలోచనలను నమో యాప్ ద్వారా తనకు తెలియజేయాలని కోరారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారన్నారు. ఇటీవలి ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో దేవేష్ పంకజ్, సందీప్ కూచి, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీలు మెడల్స్ సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చారన్నారు. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో భారత విద్యార్థులు మూడు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకాన్ని గెలిచారన్నారు. ముంబైలో వచ్చే నెల జరుగబోయే ఆస్ట్రానమి, ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ జరుగునుందని చెప్పారు. ఇది అతిపెద్ద ఒలింపియాడ్ అవుతుందన్నారు. భారత్ ఇప్పుడు ఒలింపిక్స్, ఒలింపియాడ్‌లో ముందుకెళ్తోందన్నారు.

# వైతరణి ఉగ్రరూపం : వరద బెడద



**ఒడిశా, భువనేశ్వర్:** రాష్ట్రంలో వరదలతో నదులు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల ప్రమాద సంకేతం దాటి తీర ప్రాంతాల్లో కట్టలను బలహీనపరుస్తున్నాయి. నదీతీర ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్నారు. ప్రాణహాని జరగకుండా సమగ్ర యంత్రాంగం చురుకుగా పని చేస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ పేర్కొంది. ప్రధానంగా సువర్ణ రేఖ, వైతరణి, జలకా నదుల్లో వరద ఉధ్ధృతి విపరీతంగా కొనసాగుతోంది. ఈ నదుల్లో నీటిమట్టం పలు తీర ప్రాంతాల్లో గరిష్ట పరిమితికి మించి ఉంది. వైతరణి నది ఆనందపూర్, అఖుపొదా, జలకా నది మథాని తీరం, సువర్ణ రేఖ నది జంసోలా ఘాట్, రాజ్‌ఘాట్ తీర ప్రాంతాల్లో గరిష్ట పరిమితిని మించి ప్రవహిస్తున్నాయి. ఈ నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాల అంచనా.

**ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధం**

రాష్ట్రంలో వరద ముంపు పరిస్థితి తలెత్తే ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిస్థితి నివారణ కోసం ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధమైంది. నదుల్లో వరద పరిస్థితిని నియంత్రించడానికి ప్రభుత్వం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి కార్యాచరణ ఖరారు చేసింది. అల్ప పీడనం కారణంగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో వివిధ నదుల నీటి మట్టం గణనీయంగా పెరుగుతోంది. నదుల్లో నీటిమట్టం పెరుగుతున్నందున వరద ముంపు పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్ పాఢి శనివారం విలేకరులకు తెలియజేశారు. అవసరమైతే లోతట్టు వరద తాకిడి ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేసి సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బాలాసోర్ జిల్లాలో 4 మండలాలు మళ్లీ ప్రభావితం అవుతాయని భావిస్తున్నారు. వాటిలో బలియాపాల్, భోగొరాయ్, బొస్తా, జలేశ్వర్ ఉన్నాయి.

**నిరంతర నిఘా**

ఉప్పొంగుతున్న నదీతీర ప్రాంతాల్లో పరిస్థితులపై అనుబంధ యంత్రాంగం నిరంతర నిఘా పెడుతోంది. రాష్ట్ర వరద విభాగం రాత్రింబవళ్లు చురుకుగా పని చేస్తుందని చంద్రశేఖర్ పాఢి తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లకు అప్రమత్తం చేశారు. జాజ్‌పూర్, భద్రక్ %-% బాలసోర్ జిల్లా కలెక్టర్లు నదీతీర ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, క్షేత్రస్థాయిలో అనుబంధ సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. సువర్ణరేఖ, బుఢా‘లంగ్, మహానది, బ్రాహ్మణి, వైతరణి వ్యవస్థ నుంచి చీఫ్ ఇంజినీర్లు, బేసిన్ మేనేజర్లు జిల్లా యంత్రాంగంతో సమన్వయ కార్యాచరణను పర్యవేక్షిస్తున్నారు. భువనేశ్వర్ నుంచి ఇద్దరు ఇంజినీర్ ఇన్ చీఫ్‌లను ప్రభావిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఉన్నతాధికారులు సువర్ణరేఖ బేసిన్, వైతరణి బేసిన్ పరిధిలో వారు క్షేత్రస్థాయిలో వరద నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారు. ఈ రెండు నదుల్లో నీటి మట్టాలు ప్రమాద స్థాయిని దాటిన తర్వాత ఈ అధికారులను తరలించారు.

**వైతరణి ఉగ్రరూపం**

భద్రక్ జిల్లా అఖుపొడా తీరంలో వైతరణి ఉగ్రరూపం దాల్చుతోంది. ఈ మేరకు కలెక్టర్ వరద హెచ్చరికను జారీ చేశారు. చాంద్‌బాలి, ధామ్‌నగర్‌లు తీవ్రంగా, భొండారి, పొఖొరి ప్రాంతాలు పాక్షికంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. నదీతీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మయూర్‌భంజ్ జిల్లాలో రాసగోవింద్‌పూర్, మోర్డా, ఘలియాపడా, చిత్రాడ్ మొదలైన ప్రాంతాల్లో ఎగువ పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా జలకా నది నీటిమట్టం పెరుగుతోంది. ఇటీవల ఈ ప్రాంతం వరదలకు గురై వందలాది హెక్టార్లలోని వరి పొలాలు నాశనమయ్యాయి. ఈ పరిస్థితి దిగజారకుంటే బొస్తా మండలంలో 8 పంచాయతీలు, సదర్ మండలంలో 2 పంచాయతీలు ప్రభావితం అవుతాయని భయపడుతున్నారు. వివిధ ప్రదేశాల్లో కరకట్టలు బలహీనంగా ఉండడంతో నదీతీర ప్రాంత ప్రజలు బిక్కు బిక్కుమంటున్నారు.

## మన్సాదేవీ ఆలయంలో తొక్కిసలాట..

# ఫేక్ వార్త ప్రచారమే కారణం!



**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. హరిద్వార్ మన్సాదేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదం కారణంగా ఆరుగురు భక్తులు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వివరాల ప్రకారం.. హరిద్వార్‌లోని మన్సాదేవి ఆలయం వద్ద ఆదివారం ఉదయం అపశ్రుతి చోటు చేసుకుంది. శ్రావణమాసం, ఆదివారం కావడంతో ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. జులై 23వ తేదీన మాస శివరాత్రి జలాభిషేకం తర్వాత, లక్షలాది మంది కన్వర్ యాత్రికులు, సామాన్య ప్రజలు ఇప్పటికే హరిద్వార్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో భక్తులు భారీ సంఖ్యలో అక్కడి చేరుకోవడంతో.. ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. తొక్కిసలాట ఘటనపై డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ (డీఎం) మయూర్ దీక్షిత్ మాట్లాడుతూ "విద్యుత్ తీగ తెగిపోయిందనే పుకారును ఎవరో వ్యాప్తి చేశారని ఫోటోలు, వీడియోల ద్వారా తెలిసింది. గాయపడిన వారు, మృతులు విద్యుత్ షాక్‌కు గురైనట్టు ఎలాంటి ఆధారాలు లేవు. ఈ పుకారును ఎవరు వ్యాప్తి చేశారనే దానిపై దర్యాప్తు చేస్తాం. మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించాం. సీసీటీవీ కెమెరాలు, ఇతర మార్గాలను పరిశీలిస్తాం. ఈ ఘటనలో ఆరుగురు మరణించారు" అని తెలిపారు. మరోవైపు.. తొక్కిసలాట ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ప్రగాఢ సానుభూతి తెలిపారు. "హరిద్వార్‌లోని మానసాదేవి ఆలయ మార్గంలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. స్థానిక పోలీసులు, ఇతర సహాయక బృందాలు సంఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టాయి. స్థానిక యంత్రాంగంతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నాను. భక్తుల భద్రత కోసం మాతృదేవతను ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఇక, శివాలిక్ కొండలపై 500 అడుగుల ఎత్తులో ఉన్న మానసాదేవి ఆలయం, హరిద్వార్‌లోని పంచ తీర్థాలలో ఒకటి. ఇది పాముల దేవత మా మానసా దేవి ఆలయం, పురాతన సిద్ధపీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది.

## గుజరాత్‌లో భారీ వర్షాలు.. ఇళ్లలోకి వరదనీరు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు గుజరాత్‌లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. అహ్మదాబాద్ పటాన్‌లోని సిధ్‌పూర్ పట్టణాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వరదలు పోటెత్తాయి. వరద చేరడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. దాంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. మరోవైపు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరదలు, ఈదురుగాలుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు, టెలీకమ్యూనికేషన్‌కు అంతరాయం ఏర్పడింది.



## మాకు అంతా ఇక మంచే...

## మాతోశ్రీకి రాజ్ రాకపై ఉద్ధవ్



**ముంబై:** మాతోశ్రీ నివాసానికి తన సోదరుడు రాజ్ ఠాక్రే వచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడం చాలా ఆనందంగా ఉందని శివసేన సుప్రీం ఉద్ధవ్ ఠాక్రే చెప్పారు. తమ సోదరులిద్దరికీ భవిష్యత్తు బాగుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉద్ధవ్ 65వ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసమైన మాతోశ్రీకి రాజ్ ఠాక్రే ఆదివారంనాడు వచ్చారు. ఆరేళ్ల తర్వాత మాతోశ్రీకి రాజ్ ఠాక్రే రావడం ఇదే మొదటిసారి. సోదరుల ఇద్దరూ ఎంతో ఆత్మీయంగా పలకరించుకుంటూ పండుగ వాతావరణాన్ని తలపించారు. అనంతరం మీడియాతో ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ, చాలాకాలం తర్వాత తాము కలుసుకున్నామని, ఇద్దరూ ఎక్కడైతే పెరిగి పెద్దవాళ్లమయ్యామో అక్కడ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఇక మంచి భవిష్యత్తు ఉంటుందని తాము అశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉద్ధవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం సోదరులిద్దరూ దివంగత బాల్‌ఠాక్రే చిత్తరువు బ్యాక్‌గ్రౌండ్‌లో ఫోటోలు దిగారు. ఆ ఫోటను రాజ్ ఆ తర్వాత సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'నా పెద్ద సోదరుడు, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెప్పేందుకు బాల్ ఠాక్రే నివాసమైన మాతోశ్రీకి వెళ్లాను' అని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

**దగ్గరవుతున్న రాజ్, ఉద్ధవ్**

అవిభక్త శివసేనను 2006లో రాజ్‌థాకరే విడిచిపెట్టారు. ఆ తర్వాత ఎంఎన్ఎస్ పార్టీని స్థాపించారు. అయితే, ఇటీవల కాలంలో తమ మధ్య దూరాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు సోదరులిరువురూ చేస్తున్నారు. రాష్ట్ర స్కూళ్లలో మూడో భాషగా హిందీని ప్రవేశపెట్టే నిర్ణయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వెనక్కి తీసుకుంది. ఇందుకోసం మొదట్నించీ గట్టి పట్టుతో ఉన్న ఠాక్రే సోదరులు ఈ సందర్భంగా నిర్వహించిన విక్టరీ ర్యాలీలో పాల్గొన్నారు. 'కలిసి ఉండేందుకే ఇద్దరూ కలిసాం' అని ఉద్ధవ్ ప్రకటించడం సోదరులిద్దరూ తిరిగి కలవనున్నారనే బలమైన సంకేతాలను ఇచ్చింది.

## దేశంలోనే పేద రైతు..



**భోపాల్:** ఒక రైతు వార్షిక ఆదాయం కేవలం రూ.3. ఈ మేరకు ఇన్‌కమ్ సర్టిఫికెట్‌లో పేర్కొన్నారు. అధికారులు జారీ చేసిన ఈ ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అతడ్ని దేశంలోనే పేద రైతుగా నెటిజన్లు అభివర్ణించారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. సత్నా జిల్లా కోఠి తహసీల్ పరిధిలోని నయాగావ్ గ్రామానికి చెందిన 45 ఏళ్ల రాంస్వరూప్ రైతు. ఆదాయ ధృవీకరణ పత్రం కోసం అతడు దరఖాస్తు చేశాడు. జూలై 22న తహసీల్దార్ సౌరభ్ ద్వివేది సంతకంతో ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ అయ్యింది. రైతు రామ్‌స్వరూప్ వార్షిక ఆదాయాన్ని రూ.3గా ఇందులో పేర్కొన్నారు. ఈ సర్టిఫికెట్ ప్రకారం రాంస్వరూప్ నెలకు 25 పైసలు సంపాదిస్తున్నట్లు తెలుస్తున్నది. కాగా, ఈ ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మండిపడింది. 'మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ పాలనలో, భారతదేశంలో అత్యంత పేద వ్యక్తిని మేం కనుగొన్నాం. వార్షిక ఆదాయం కేవలం రూ.3, ఇది షాకింగ్ కాదా? ప్రజలను పేదలుగా మార్చే లక్ష్యం? ఎందుకంటే ఇప్పుడు కుర్చీ కూడా కమీషన్ తింటున్నది' అని ఆరోపించింది. మరోవైపు ఈ ఇన్‌కమ్ సర్టిఫికెట్‌పై విమర్శలు రావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. 'క్లరికల్ ఎర్రర్' వల్ల ఇలా జరిగిందని వివరణ ఇచ్చారు. కొత్త ఆదాయ ధృవీకరణ పత్రాన్ని జూలై 25న జారీ చేశారు. రాంస్వరూప్ వార్షిక ఆదాయం రూ.30,000గా అందులో పేర్కొన్నారు. అంటే ఆ రైతు నెల సంపాదన రూ.2,500కు పెరిగింది.

## మోదీతో ఏం జరిగిందో ఆయనే చెప్పాలి..

## ధన్‌ఖడ్ రాజీనామాపై ఖర్గే



**బెంగళూరు:** ఆరోగ్య కారణాలతో ఉప రాష్ట్రపతి పదవికి జూలై 21న జగ్‌దీప్ ధన్‌ఖఢ్ రాజీనామా చేసినప్పటికీ ఆయన రాజీనామాకు కారణాలపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కూ మధ్య అంశమని అన్నారు. అసలైన కారణం ఏమిటనే దానిపై తనకు సమాచారం లేదని చెప్పారు. రైతులకు అనుకూలంగా మాట్లాడినందుకే ధన్‌ఖడ్ బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చిందా అని మీడియా అడిగిన ప్రశ్నకు ఖర్గే స్పందిస్తూ, ఆ విషయాలు తనకు తెలియవని, ఆయన ఎప్పుడూ ప్రభుత్వం పక్షానే ఉండేవారని, అసలు ఏమి జరిగిందనేది ఆయనే చెప్పాలని అన్నారు. రాజ్యసభ చైర్మన్‌గా జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన హయాంలో ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారని, కీలక అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలకు తరచు అనుమతి నిరాకరించేవారని ఖర్గే వ్యాఖ్యానించారు. రైతులు, పేదలు, అంతర్జాతీయ అంశాలు, విదేశాంగ విధానం వంటి పలు అంశాలపై ఏరోజూ రాజ్యసభ చైర్మన్‌గా ఆయన తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. దళిత మహిళలు, దళితులు, అట్టడుగు వర్గాలపై అకృత్యాలు, హిందూ-ముస్లిం ఘర్షణల ఘటనలు వంటి అంశాలపై నోటీసులు ఇచ్చి ప్రస్తావించేందుకు ప్రయత్నించినప్పుడు కూడా తమకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదన్నారు. ధన్‌ఖడ్ ఎందుకు రాజీనామా చేశారనేది ఆయనకు, మోదీకి మధ్య అంశమని, ఆ కారణం ఏమిటనేది చెప్పాల్సింది కూడా ఆయనేనని అన్నారు.

# కేసీఆర్ మళ్లీ సీఎం అయ్యాక మన కష్టాలు తీరుతాయి

-మొదటిపేజీ తరువాయి

ఉన్నంత కాలం బీఆర్ఎస్ ఉంటది. ఎవ్వరితో కలిసే కర్మ మనకు లేదు. ప్రభుత్వాన్ని నడపడానికి లంకెబిందేలు, గల్ల పెట్టెలో పైసలు కాదు..దమ్ముండాలి. ప్రభుత్వాన్ని నడిపెటోడు మొగోడైతే.. నడిపేటోనికి దమ్ముంటే పనైతది.కరోనా సమయంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా సంక్షేమ పథకాలు నడిపిన మొగోడు కేసీఆర్' అని అన్నారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని కేటీఆర్ అన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి దున్నపోతును తెచ్చుకున్నారని అన్నారు. కరోనా సంక్షోభంలోనూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేసీఆర్ ఆపలేదని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఎరువుల కోసం యుద్ధం చేయాల్సి వస్తోందని తెలిపారు. .కాంగ్రెస్ పాలనలో యూరియా బస్తాల కోసం రైతులు క్యూలైన్‌లో నిలబడుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక ఆధార్ కార్డుపై ఒక యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. భర్త, కొడుకు ఆధార్ పేరు మీద రెండు యూరియా బస్తాలు ఎక్కువ తీసుకుందని ఓ మహిళ మీద నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని గుర్తుచేశారు. సంగెం మండలం నల్లబెల్లి ఊరిలో ఓ మహిళ తన ఆధార్ కార్డు, తన భర్త కొడుకుల ఆధార్ కార్డులు చూపించి 3 యూరియా బస్తాలు తీసుకున్నదని.. ఆ బస్తాలతో ఇంటికి వెళ్తుంటే పోలీసులు ఆపి, ఆ మహిళ మీద నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వంలో యూరియా బస్తాలు తీసుకుంటే, ఏదో మర్డర్ చేసినట్టు మహిళా రైతులు అని కూడా చూడకుండా నాన్ బెయిలబుల్ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ఏడాదికి బీసీల సంక్షేమానికి రూ.20వేల కోట్ల బడ్జెట్ పెడతానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం చేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని కేటీఆర్ విమర్శించారు. కరోనా సమయంలో కూడా కేసీఆర్ సంక్షేమ పథకాలను మాత్రం ఆపలేదని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. మేం ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదని తెలిపారు. లంకె బిందెలు, గల్లా పెట్టెలు కాదు.. ప్రభుత్వాన్ని నడపడానికి దమ్ము ఉండాలని అన్నారు. చేతకాని వాళ్లు నడిపితే పరిపాలన ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యాక మన కష్టాలన్నీ తొలగిపోతాయని ధీమా వ్యక్తం చేశారు.

# సీఎం రమేష్‌ను తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా?

-మొదటిపేజీ తరువాయి

తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా? అంటూ బండి ప్రశ్నించారు. పదేళ్లలో కేటీఆర్ అవినీతిపై సాక్షాలతో చర్చకు వస్తామని చెప్పారు. సీఎం రమేష్ వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధం లేదంటూనే సీఎం రమేష్ ఆర్థికసాయంతోనే కేటీఆర్ మొదటి సారి గెలిచారని ఆరోపించారు. అయితే అంతకు ముందు కేటీఆర్ అగ్గి రాజేయడంతో పొలిటికల్ బాంబులు ఓరేంజ్‌లో పేలాయి. కేటీఆర్ వర్సెస్ సీఎం రమేష్ ఫైట్‌లోకి అధికార కాంగ్రెస్ ఎంట్రీ ఇవ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. కంచె గచ్చిబౌలి భూముల కోసం సీఎం రమేష్‌కి ఫ్యూచర్ సిటీలో రూ.16 వందల కోట్లకు పైగా రోడ్ల కాంట్రాక్ట్ ఇచ్చారంటూ కేటీఆర్ పేల్చిన ఒక్క బాంబ్‌కి సీఎం రమేష్ కౌంటర్ బాంబ్‌లు పేల్చారు. తనకు ఆ కాంట్రాక్ట్‌తో సంబంధం లేదంటూనే కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో నా ఇంటికి వచ్చింది మరిచిపోయారా.? కవిత విచారణ ఆపేస్తే బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తామన్నది నిజం కాదా? మాల్దీవులు, అమెరికా ఎలా వెళ్లారో, ఎందుకు వెళ్లారో చెప్పమంటారా? అంటూ కౌంటర్‌గా మాటల బాంబులు వదిలారు సీఎం రమేష్. సీఎం రమేష్‌కి ట్వీట్‌తో కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. కంచ గచ్చిబౌలి భూములు, ఫ్యూచర్ సిటీ రోడ్డు కాంట్రాక్ట్‌పై రేవంత్‌తో పాటు సీఎం రమేష్ వస్తే తానూ చర్చకు సిద్ధమన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా విలీనం అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అలాంటి బీఆర్ఎస్ ఏ పార్టీలోనూ విలీనం అయ్యే ప్రసక్తేలేదన్నారు. భారీ స్కామ్‌లు బయటపడ్డ ప్రతిసారీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు



డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కామన్ అయిపోయిందని ఫైర్ అయ్యారు కేటీఆర్. అంతకుముందు తెలంగాణకు రేవంత్ రెడ్డే పెద్ద కోవర్ట్ అంటూ నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ కోవర్ట్ అంటూ కేటీఆర్ అన్న కామెంట్స్‌పై కౌంటర్ ఇచ్చారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. కేటీఆర్‌కు దమ్ముంటే ముందు సీఎం రమేష్ ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎం రమేష్ ఇంటికి కేటీఆర్ వెళ్లారా.. లేదా ? పదేళ్లు అధికారంలో ఆంధ్రావాళ్లతో తిరిగింది మీరా కదా ? అని ప్రశ్నలు సంధించారు. కేటీఆర్ ఇష్టవచ్చినట్లు మాట్లాడటం ఇప్పటికైనా మానుకోవాలని మండిపడ్డారు ఆది శ్రీనివాస్. ఇదిలా ఉండగానే కేంద్ర మత్రి బండి సంజయ్ వివాదంలోకి ఎంట్రీ ఇవ్వడం మరింత రచ్చగా మారింది. కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా సీఎం రమేశ్‌ను కరీంనగర్‌ను తానే తీసుకొస్తానని బండి సంజయ్ సవాల్ విసిరారు. దమ్ముంటే కేటీఆర్ చర్చకు సిద్ధమా అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఈ మాటల యుద్ధం ఎక్కడి వరకు దారి తీస్తుందనే ఉత్కంఠ రాజకీయవర్గాల్లో నెలకొంది.

# ఇరకాటంలో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు?

-మొదటిపేజీ తరువాయి

జరిగేవరకు కింది స్థాయి అధికారులను ఇన్‌ఛార్జులుగా నియమిస్తూ.. వారికి బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖకు ఆదేశాలు జారీ చేసింది. తాజా ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ శాఖ మండల పంచాయతీ అధికారులకు, మండల పరిషత్ సూపరింటెండెంట్లకు ఎంపీడీవోల బాధ్యతలను అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాలు వెలువడి కొత్త ఎంపీడీవోలు విధుల్లో చేరే వరకు వీరు విధుల్లో కొనసాగనున్నారు.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆధ్వర్యంలో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (అసిస్టెంట్ కమాండెంట్) ఎగ్జామినేషన్-2025 మరో వారంలో జరగనుంది. ఈ క్రమంలో కమిషన్ రాత పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులను విడుదల చేసింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసి అడ్మిట్ కార్డులను డౌన్‌లడో చేసుకోవాలని యూపీఎస్సీ సూచించింది. రాత పరీక్ష ఆగస్టు 3న దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరగనున్న సంగతి తెలిసిందే. కాగా బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్, సశస్త్ర సీమా బల్‌లో దాదాపు 357 అసిస్టెంట్ కమాండెంట్ల (గ్రూప్ ఎ) ఉద్యోగాల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. పేపర్ 1, పేపర్ 2 రాత పరీక్షతోపాటు ఫిజికల్ స్టాండర్డ్స్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

# వడివడిగా అడుగులు

-మొదటిపేజీ తరువాయి

వ్యవస్థ మెరుగుపడుతుందని ఆయన పేర్కొనగా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ఈ ప్రాజెక్టుకు మద్దతు తెలిపారు. దీంతో ఇటీవల హైదరాబాద్లో పర్యటించిన రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రీజినల్ రింగ్ రైల్వే లైన్ ఏర్పాటుకు ప్రక్రియను వేగవంతం చేయాలని రైల్వే జీఎం ను ఆదేశించారు. దాదాపు 400 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ ఉండడంతో హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో పారిశ్రామికంగా, ఆర్థికంగా ప్రగతి జరుగుతుందని భావిస్తున్నారు.

### రీజినల్ రింగ్ రైల్వే లైన్ కోసం అధికారుల కసరత్తు

ఆర్ఆర్ ఆర్ వెంబడి రీజనల్ రింగ్ రైల్వే లైన్ ఏర్పాటు చేసేలాగా చూడాలని రైల్వే శాఖ మంత్రి ఆదేశాలతో రైల్వే జిఎం, రాష్ట్ర రవాణా, ఆర్ అండ్ బి శాఖాధికారులతో రెండుసార్లు ఇప్పటికే సమావేశమయ్యారు. ఆర్ఆర్ఆర్ ప్రతిపాదనలు రవాణా మార్గం గురించి పూర్తి వివరాలను సేకరించి రైల్వే లైన్ ఏర్పాటు చేయడానికి అవసరమైన భూసేకరణ ఏమిటి? సాంకేతిక సమస్యలు ఏమిటి? అనే అంశాలపైన చర్చలు జరిపారు.

### సమగ్రంగా పరిశీలిస్తున్న రైల్వే అధికారులు

ఆర్ ఆర్ ఆర్ పక్కన రైల్వే లైన్ ఏర్పాటు సాధ్యం అవుతుందా కాదా అన్న అంశం పైన అధ్యయనం చేస్తున్న అధికారులు రైల్వే లైను ఏర్పాటు జరిగితే ఎంత భూమి అవసరమవుతుంది? ఎన్ని మీటర్ల వరకు భూసేకరణ చేయాలి? ఎక్కడెక్కడ రైల్వే స్టేషన్లను నిర్మించాలి? ఎక్కడ లైన్ల అనుసంధానం, జంక్షన్లు ఏర్పాటు చేయాలి అనేది సమగ్రంగా పరిశీలిస్తున్నారు.

### భూసేకరణతో పాటు ఇతర అంశాలపై క్లారిటీ

మళ్ళీ త్వరలో మరోమారు అధికారులందరూ సమావేశం నిర్వహించి భూసేకరణ తో పాటు ఇతర అంశాల పైన ఒక క్లారిటీ కి వచ్చే అవకాశం ఉంది. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం కోసం 100 మీటర్ల వెడల్పుతో భూమిని సేకరించాలని, దక్షిణ భాగంలో కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. రింగు రైలు లైన్ కోసం కనీసం 50 మీటర్ల వెడల్పుతో ఉత్తర దక్షిణ భాగాలలో భూసేకరణ అవసరమవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రైల్వే లైను ఏర్పాటు చేస్తే ఉత్పన్నమయ్యే సాంకేతిక సమస్యలు, వాటిని ఏ విధంగా అధిగమించాలి అన్న దానిపైన అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ఏది ఏమైనా రీజనల్ రింగ్ రైల్వే లైన్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆసక్తి చూపిస్తున్న క్రమంలో ఈ నిర్మాణం పూర్తయితే రీజినల్ రింగ్ రోడ్డు, రైల్వే లైను పరిసర ప్రాంతాల అభివృద్ధి చెంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు.

## వెలుగు చూస్తున్న టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాల అక్రమాలు..




**సికింద్రాబాద్:** టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాల నిర్వాకం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రం అక్రమాలపై ఇప్పటికే పోలీసులు కొరడా ఝుళిపించగా.. తాజాగా ఇండియన్ స్పర్మ్ టెక్‌పై గోపాలపురం పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా ఐవీఎఫ్ విధానాలను అనుసరిస్తున్నారని గుర్తించి ఏడుగురిని అరెస్టు చేయడం సంచలనం రేపుతోంది. కాగా, రెజిమెంటల్ బజార్‌లోని ఇండియన్ స్పర్మ్ టెక్ మేనేజర్ పంకజ్ సోనీని ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు చేర్చారు. ఇండియన్ స్పర్మ్ టెక్‌లో అద్దె గర్భాల కోసం అక్రమంగా వీర్యం, అండాలను సేకరిస్తున్నట్లు దాడుల్లో గుర్తించారు. గత కొంతకాలంగా ఈ కేంద్రానికి సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌కు సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఈ కేంద్రాన్ని నడుపుతున్నట్లు కనిపెట్టారు. ఈ మేరకు పంకజ్, సంపత్, శ్రీను, జితేందర్, శివ, మణికంఠ, బోరోను అరెస్టు చేశారు. వీరంతా వీర్యకణాలు, అండాలను గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని పలు ఐవీఎఫ్ కేంద్రాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. యువతీయువకులకు డబ్బులు ఎరగా వేసి వీర్యం, అండాలను క్లినిక్ నిర్వాహకులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. క్లినిక్ సిబ్బంది పోర్న్ వీడియోలు చూపించి మరీ స్పెర్మ్ కలెక్ట్ చేస్తున్నట్లు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ మేరకు క్లినిక్‌లో ఉన్న పలువురు యువకులను సైతం అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. మరోవైపు 16మంది వీర్య శాంపిల్స్‌ని ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు. సరోగసి కోసం ఈ స్పర్మ్‌ను వినియోగిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు సృష్టి ఫెర్టిలిటీ నిర్వాకం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ముగ్గురి నిందితులకు ఇవాళ(ఆదివారం) 14 రోజుల రిమాండ్ విధించింది మారేడుపల్లి కోర్టు. అనంతరం వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో ఏ-1 నమ్రత ఉండగా.. భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది.

## చంద్రబాబు పోరాడుతున్నారు.. మరి రేవంత్ ఏం చేస్తున్నారు.. కవిత ప్రశ్నల వర్షం




**వరంగల్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మిర్చి రైతుల కోసం ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పోరాడుతున్నారని.. కానీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ఫైట్‌మోడ్‌కు వెళ్లిపోయారని విమర్శించారు. ఇవాళ(ఆదివారం జులై 27) వరంగల్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. వరంగల్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని.. కానీ దానిని ఇప్పటికీ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని ఆరోపించారు ఎమ్మెల్సీ కవిత. సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ రైతులను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ చేస్తామంటే రుణాలు అధికంగా తెచ్చుకున్నారని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి కౌలు రైతులను మర్చిపోయారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధికోసమే కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ సార్లు ఢిల్లీకి వెళ్లివచ్చినా ఫలితం లేదని ఎద్దేవా చేశారు ఎమ్మెల్సీ కవిత.

**'మా పార్టీలో ఎడబాటు లేదు.. తడబాటు లేదు'**

సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ యాత్ర హాఫ్ సెంచరీ దాటిందని చమత్కరించారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత. మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. ఆగస్టు 6న వరంగల్ లో పెద్దఎత్తున జాగృతి వార్షికోత్సవాలు జరుగుతాయి. ఆ రోజే తెలంగాణ జాగృతి శాఖలను ప్రకటిస్తాం, బీఆర్ఎస్ పార్టీలో ఎడబాటు లేదు.. తడబాటు లేదు. జాగృతిని బలోపేతం చేయడమే మా లక్ష్యం. అన్ని చోట్ల తెలంగాణ జాగృతిని బలోపేతం చేసేందుకుఉ కార్యచరణ రూపొందిస్తున్నాం' అని తెలిపారు. పసుపు రైతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఉత్తరం కూడా ఎందుకు రాయలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు. నకిలీ విత్తనాలు అమ్ముతుంటే స్థానిక మంత్రి ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌కు రాణిరుద్రమ ఎయిర్ పోర్ట్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ ఎంపీ సీఎం రమేష్ మాజీ మంత్రి కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై తాను స్పందించనని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

## ఇన్‌స్టా ప్రియుడి కోసం.. బిడ్డను బస్‌స్టాండ్‌లో వదిలేసిన తల్లి.. ఆపై



**నల్గొండ:** సోషల్ మీడియా వినియోగం మంచికి ఉపయోగిస్తే వరం.. అదే చెడుకి ఉపయోగిస్తే శాపం. అలాంటి సోషల్ మీడియా అతి వినియోగం కొందరిని పెడదారులు పట్టేలా చేస్తుంటే.. మరికొందరిని భావోద్వేగాలకు గురి చేస్తుంది. నిండు జీవితాల్ని చేజేతులా నాశనం చేసేలా ఉసిగొల్పుతోంది. తాజాగా నల్గొండ బస్టాండ్‌లో జరిగిన సంఘటనలో.. ఓ తల్లి ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రియుడి మోజులో తన మాతృత్వాన్ని విస్మరించింది. కన్న కొడుకుని బస్టాండ్‌లో వదిలేసింది.అంతటితో ఆగలేదు.. ఇన్‌స్టా ప్రియుడితో కలిసి పరారయ్యింది. ఆ తర్వాత ఏమైందంటే జిల్లా పోలీసుల వివరాల మేరకు..ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ప్రియుడి కోసం అబం శుభం తెలియని పసిపిల్లాడిని బస్టాండ్‌లో వదిలేసి అమ్మతనానికే మాయని మచ్చ తెచ్చిందో మహిళ.ఆదివారం తన కొడుకుని తీసుకుని నల్గొండ బస్టాండ్‌కు వచ్చింది. బస్టాండ్‌లోని ఓ ప్రదేశంలోని కూర్చొబెట్టి ఇప్పుడే వస్తానని చెప్పి..అప్పటికే తనకోసం ఎదురు చూస్తున్న ప్రియుడితో కలిసి వెళ్లింది. అయితే ఇప్పుడే వస్తానన్న అమ్మ రాకపోయే సరికి బాలుడిలో భయం మొదలైంది. అమ్మా.. అమ్మా అని పిలిచినా ఆలకించలేదు. దీంతో ఏడుస్తూ అటూ ఇటూ తిరుగుతున్నాడు. ఆ సమయంలో ప్రయాణికులు బాలుడిని ఓదార్చి పోలీసులకు సమాచారం అందించారు. బస్టాండ్‌కు చేరుకున్న పోలీసులు బాలుడిని సంరక్షణా కేంద్రానికి తరలించారు. ఆచూకీ తెలుసుకుని బాలుడిని తండ్రి చెంతకు చేర్చారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ప్రియుడితో వెళ్లిపోయిన మహిళ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతోనే ప్రజలకు ఇబ్బందులు


పొంగిపొర్లుతున్న మ్యాన్‌హెూల్స్..పరుగులు పెడుతున్న మురుగు
ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం..
తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నట్లు మండిపడుతున్న వైనం..
చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు.







**రాజేంద్రనగర్,జులై27(సూర్యరేఖ)** పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది..డ్రైనేజ్ సమస్య నిత్య కృత్యమైపోయింది.మ్యాన్‌హెూల్స్ పొంగిపొర్లుతున్నాయి..రోడ్లపై మురుగు పరుగులు పెడుతూ..వరదల పారుతుంది.దీంతో దుర్గంధ వాసన వెదజల్లుతోంది..మైలార్ దేవులపల్లి డివిజన్ పరిధిలో డ్రైనేజీ సమస్య జఠిలంగా మారింది.గత కొన్ని నెలల నుంచి డివిజన్ పరిధిలోని పలు బస్తీల ప్రజలు సర్కిల్ అధికారులు,వాటర్ వర్క్స్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బస్తీల ప్రజలకు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.డివిజన్ పరిధిలో పలు బస్తీలలో ఎక్కడ చూసినా దుర్గంధం స్వాగతం పలుకుతున్నట్లు తెలుపుతున్నారు.రహదారులను పట్టించుకునే వారే లేకుండా పోయారని



తెలుపుతున్నారు.స్థానిక నాయకులు అధికారులు రోగాల భారీన పడుతున్న,చిన్నారులు,వృద్ధులు ప్రజలు కిటకిటలాడుతున్న ఆసుపత్రులు,ఇదే అదునుగా టెస్టుల పేరుతో దోచుకుంటున్నట్లు ఆరోపిస్తున్నారు.ఆసుపత్రుల నిర్వాహకులు చోద్యం చూస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ సిబ్బందితో లబోదిబోమని నెత్తి నోరు బాదుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

**ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదు..**
**మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్**

మైలార్ దేవులపల్లి డివిజన్ పరిధిలో డ్రైనేజీ పొంగిపొర్లుతుందని ప్రజాప్రతినిధులు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవడం లేదు.ప్రతిరోజు వరదల్లా డ్రైనేజీ రోడ్లపై పారుతుంది.అధికారులు ఎవరూ స్పందించడం లేదు.స్థానికులకు తీవ్ర సమస్యగా మారింది.అధికారులు ఇప్పటికైనా స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# దర్యాప్తు ప్రశ్నార్థకం కారాదు!

అంతా ఎప్పటిలాగే గడిచిపోతున్నదనుకునే వేళ హఠాత్తుగా సంభవించిన పేలుడు జనాన్ని భయకంపితుల్ని చేస్తుంది. తేరుకున్న వెంటనే అది మిగిల్చిన ప్రాణనష్టాన్నీ, విధ్వంసాన్నీ కళ్లారా చూశాక ఆ భయాందోళనలు ఎన్నో రెట్లు పెరుగుతాయి. తీవ్ర గాయాలై కాళ్లూ చేతులూ తెగిపడినవారి ఆర్తనాదాలు మిన్నంటుతాయి. సమాజంలో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతాయి. నేరగాళ్లను పట్టి బంధించాలన్న డిమాండు ఊపందుకుంటుంది. తీరా దీర్ఘకాలం గడిచాక నిందితులు నిర్దోషులనీ, దర్యాప్తు లోపభూయిష్టమనీ తేలితే ప్రజానీకంలో నిరాశా నిస్పృహలు ఆవరించవా? బాధిత కుటుంబాలు మరోసారి రోదించవా? 189 మంది మరణానికీ, 816 మంది క్షతగాత్రులు కావటానికీ కారణమైన 2006 నాటి పేలుళ్ల ఘటనల్లో బొంబాయి హైకోర్టు దాదాపు 20 యేళ్లు కావస్తుండగా వెలువరించిన తీర్పు అందరినీ దిగ్భ్రాంతి పరిచింది. పోలీసులు ఈ కేసులో వెనువెంటనే 13 మందిని అరెస్టు చేశారు. వారంతా ప్రధాన నిందితులని, మరో 15 మంది పరారీలో వున్నారని తేల్చారు. నిషేధిత ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి)కి చెందిన ఈ నిందితులకు పాకిస్తాన్ ఉగ్ర సంస్థ లష్కరే తొయిబాతో సంబంధ బాంధవ్యాలున్నాయని ఆరోపించారు. పేలుళ్ల ఘటనలు జరిగిన కొద్ది రోజుల్లోనే నిందితులను అరెస్టు చేయటంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. ప్రత్యేక కోర్టు 2015 సెప్టెంబర్‌లో ఒకరు మినహా మిగిలిన 12 మందినీ దోషులుగా నిర్ధారించింది. వారిలో అయిదుగురికి ఉరిశిక్ష, మిగిలినవారికి వేర్వేరు రకాల శిక్షలు పడ్డాయి. 2021లో ఒకరు కోవిడ్ వ్యాధితో మరణించారు. జనం కిక్కిరిసి ప్రయాణించే సాయంత్రం సమయాన్ని పేలుళ్లకు ఎంచుకుని ఏడు లోకల్ రైళ్లలో బాంబులుంచి ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. తమ ముందు విచారణకొచ్చిన కేసుల్లో న్యాయస్థానాలు సాక్ష్యాధారాలను నిశితంగా పరిశీలిస్తాయి. నిందితులుగా చూపించిన వారికి ఆ ఘటనలతో వున్న సంబంధం ఏమిటో, ఏ ప్రాతిపదికన వారే కారకులని పోలీసులు నిర్ధారణకొచ్చారో తరచి చూస్తాయి. ఎంతమంది దోషులైనా తప్పించుకోవచ్చుగానీ, ఒక్క నిరపరాధికి కూడా శిక్షపడరాదన్న సూత్రమే దానికి మూలం. ఉగ్రవాదం మన దేశానికి కొత్తగాదు. దశాబ్దాలుగా అడపా దడపా ఏదో ఒక మూల అది తలెత్తుతూనే వుంది. వివిధ సంఘటనల్లో పదులకొద్దీ మంది మరణిస్తున్నారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేయడానికన్నట్టు కొత్త చట్టాలు వస్తున్నాయి. ఉన్న చట్టాలు మరింత కఠినతరమవుతున్నాయి. కానీ చాలా సందర్భాల్లో జరుగుతున్నదేమిటో 2006 నాటి ముంబై పేలుళ్ల ఉదంతమే తార్కాణం. 671 పేజీల తీర్పులో




ముంబై హైకోర్టు ధర్మాసనం ప్రస్తావించిన లోటుపాట్లు గమనిస్తే ఇంత నాసిరకంగా దర్యాప్తు జరిగిందా అనిపిస్తుంది. నిందితుల ప్రమేయాన్ని సందేహాతీతంగా నిరూపించాలన్న కర్తవ్యం కన్నా, ఏదో అయిందనిపిద్దామన్న ధోరణే ఉగ్రవాద వ్యతిరేక దళం(ఏటీఎస్) దర్యాప్తులో కనబడిందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించాల్సి వచ్చిందంటే పరిస్థితిని అంచనా వేసుకోవచ్చు. పేలుళ్ల ఉదంతాలప్పుడు పౌరుల్లో ఆగ్రహావేశాలు కలుగుతాయి. ప్రభుత్వాలు సక్రమంగా పనిచేయటం లేదన్న ఆవేదన వ్యక్తమవుతుంది. రాజకీయ పక్షాల, ఇతర సంస్థల ఆరోపణలు సరేసరి. అందువల్ల దర్యాప్తు చేసేవారిపై ఒత్తిళ్లు పెరుగుతాయన్నది కూడా వాస్తవం. కానీ ఇవేవీ వారిని ప్రభావితం చేయకూడదు. ఘటనాస్థలిలో దొరికిన చిన్న చిన్న ఆధారాలతో అల్లుకుపోతూ ఒక పెద్ద కుట్రను ఛేదించినప్పుడే, నిజమైన నిందితులను పట్టుకున్నప్పుడే సమాజం సురక్షితంగా వుంటుంది. ధర్మాసనం వ్యాఖ్యానించినట్టు నిందితులను పట్టుకున్నామని, అంతా పరిష్కరించామన్న తప్పుడు అభిప్రాయాన్ని ప్రజల్లో కలిగించటం వల్ల సమాజానికి ఒరిగేదేమీ వుండదు. తప్పించుకున్న అసలు నిందితులు మరో దురంతానికి పథక రచన చేస్తారు. నిందితులుగా ముద్రపడినవారి కుటుంబాలు దిక్కుతోచక అల్లాడతాయి. జనానికి కావాల్సింది ఆ దారుణానికి పాల్పడ్డ నేరగాళ్లను పట్టుకోవటం తప్ప ఆ పేరిట ఎవరో కొందరిని నిందితులుగా చూపటం కాదు. దేశం మొత్తాన్ని పట్టికుదిపిన కేసులో సాదాసీదా దర్యాప్తు సరికాదని పోలీసు ఉన్నతాధికారులకు అనిపించకపోవటం ఆశ్చర్యం. ఎన్నో కేసుల దర్యాప్తులో పాలుపంచుకొని, ఎంతో అనుభవాన్ని గడించిన వారంతా తమ స్థాయిలోనే ఈ లోటుపాట్లను పట్టుకోవటం అసాధ్యం కాదు. కనీసం న్యాయస్థానం ముందుకెళ్తే ఎలాంటి సందేహాలు ఎదురవుతాయోనన్న బెరుకు ఎవరిలోనూ లేకపోవటం విస్మయం కలిగిస్తుంది. సాంకేతిక కారణాలతోనే ఈ కేసు కొట్టేశారని, సుప్రీంకోర్టుకు వెళ్లి దోషులకు శిక్షపడేలా చేస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. సాంకేతిక కారణాల సంగతలా వుంచి నిందితుల ఒప్పుకోలు పత్రాలన్నీ దాదాపు ఒకే మాదిరి వుండటం, పొంతన లేని సాక్ష్యాలు నిందితుల అపరాధత్వంపై సందేహాలు కలిగించాయి. తాము నిర్దోషులమని నిరూపించుకునే బాధ్యత నిందితులపైనే వుండేలా చట్టాలు పదునెక్కాయి. కానీ పోలీసులు సక్రమంగా వ్యవహరించి నేరాంగీకారంతో సరిపోలే విధంగా తిరుగులేని సాక్ష్యాధారాలు చూపలేకపోతే ఆ నిబంధన కొరగానిదవుతుంది. దర్యాప్తు ప్రక్రియకు అవరోధంగా మారుతుంది. కనీసం పేలుళ్లలో వాడిన బాంబులేమిటో ఏటీఎస్ నికరంగా చెప్పలేకపోయింది. రేపు సర్వోన్నత న్యాయస్థానం ఏం నిర్ధారిస్తుందో చెప్పలేం. ఇప్పటికైతే బాధిత కుటుంబాలకు ఖేదం మిగిలింది. ఈ తీర్పు దర్యాప్తు సంస్థల తీరుతెన్నులను మరింత పదునెక్కిం చగలగాలి. నిజమైన నేరగాళ్లను బోనెక్కించాలి.

## సంపాదకీయం

# అరకోటి మంది ఓటర్లెక్కడ?

బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా నవీకరణ సుప్రీంకోర్టులో విచారణ దశలోనే వున్నా, పార్లమెంటులో అలజడి రేగుతున్నాఆ ప్రక్రియ తన దోవన తాను ముందుకెళ్తున్నది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ గురువారం ఆ వ్యవహారం గురించి వెల్లడించిన వివరాల ప్రకారం, లక్షమందికి పైగా ఓటర్ల ఆచూకీ లేదు. 21.6 లక్షల మంది మరణించారు. మరో 31.5 లక్షల మంది శాశ్వతంగా వేరే చోటుకు వలసపోయారు. పోలింగ్ కేంద్రం స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) అడుగుతున్నా, మరో ఏడు లక్షల మంది ఇంతవరకూ తమ పత్రాలు దాఖలు చేయలేదు. తాము ఫలానా చోట ఉంటు న్నామని రుజువులు చూపక పోయినా, బతికే ఉన్నామని చెప్పకపోయినా లేదా తగిన పత్రాలుఅందజేయక పోయినా ఈ 61 లక్షల మంది ఓటర్లు జాబితా నుంచి శాశ్వతంగా కనుమరుగవుతారు. రాష్ట్ర ఓటర్లలో వీరు 7.7 శాతం. శుక్రవారం సాయంత్రంతో వీరందరికీ గడువు ముగిసిపోయింది. సవరించిన ఓటర్ల జాబితా ఆగస్టు 1న విడుదలవుతుంది. అయితే సెప్టెంబర్ 1లోగా ఎవరైనా జాబితాలో తమ పేరు లేదని ఫిర్యాదు చేస్తే పరిశీలించి, తగిన పత్రాలున్న పక్షంలో వారిని చేర్చి తుది జాబితా విడుదల చేస్తారు. నకిలీ లేదా విదేశీయులుగా గుర్తించిన వారిని తొలగించటం కోసం ప్రారంభించిన ఈ ప్రక్రియ దేశ చరిత్రలోనే మొట్టమొదటిది. 'పరిశుద్ధమైన' ఓటర్ల జాబితా రూప కల్పనే తమ లక్ష్యమని జ్ఞానేశ్ చెబుతున్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ స్వచ్ఛతా కార్యక్రమాన్ని స్వాగతించాల్సిందే. ఎందుకంటే ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా నడవాలంటే మెజారిటీ ఆమోదం పొందిన ప్రభుత్వాలు ఏర్పడాలి. ప్రజల ఆదరణ ఉన్నవారే పాలకులు కావాలి. నకిలీ ఓటర్లు లేదా ఈ దేశ పౌరులు కానివారు ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే స్థితి ఉంటే ఆ ఎన్నికలే ప్రహసన ప్రాయమవుతాయి. ఎన్నికలు సజావుగా పూర్తవుతున్నాయన్న భావన వల్లే ఫలితాలు వెలువడ్డాక అధికార మార్పిడి శాంతియుతంగా పూర్తవుతోంది. గత దశాబ్దాలతో పోలిస్తే ఎన్నికల హింస గణనీయంగా తగ్గింది. ఇలాంటి కారణాల వల్లే విదేశాల ఎన్నికలకు మన ఈసీ అధికారులు పరిశీలకులుగా వెళ్తున్నారు. వారు సూచిస్తున్న మార్పులకు ఎంతో విలువ ఉంటున్నది. కానీ గత ఏడాది, రెండేళ్లుగా ఈసీ వ్యవహార శైలిపై విమర్శలూ, ఆరోపణలూ వెల్లువెత్తు తున్నాయి. వాటిపై అసలే స్పందించకపోవటం లేదా మరిన్ని సందేహాలు కలిగే రీతిలో జవాబీ యటం రాజకీయ పక్షాలకు ఆశ్చర్యం కలిగిస్తోంది. బిహార్ ఎన్నికల జాబితా సంగతే తీసుకుంటే సుప్రీంకోర్టు సూచించిన ఆధార్, రేషన్ కార్డు వగైరాలు పరిశీలనకు పనికి రావని అది ఎందుకు తిరస్కరించిందో అంతుపట్టదు. ఆధార్‌ను ప్రారంభించినప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ కార్డే ఇకపై సర్వస్వమని, దాని ఆధారంగానే పథకాల వర్తింపు అయినా, పౌరుల గుర్తింపయినాఉంటుందన్నారు. కానీ జరుగుతున్నది అందుకు విరుద్ధం. మరి విశ్వసనీయత లేని ఆధార్‌ను అన్నిటికీ అనుసంధానం చేయటం ఎందుకు? ఇప్పటికీ ఆ కార్డు సంపాదించటానికి సాధారణ పౌరులు తలకిందులవుతున్నారు. పుట్టిన చోటే నవజాత శిశువులకు ఆధార్ అందేలా తాజాగా కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అటువంటి కార్డు ఓటరు గుర్తింపునకు పనికిరాదని ఈసీ ఎలా చెబుతుందో అర్థంకాని విషయం. పౌరుల్ని గుర్తించటమనే ప్రక్రియ అన్యులకు ఆసాధ్యమని, కేవలం తామే సమర్థులమని ఆ సంస్థ చెప్పదల్చుకుంటే దాన్నెవరూ అంగీకరించరు. ఎన్నికల విశ్వసనీయతపై సందేహాలు తలెత్తటంపై ఆంధ్రప్రదేశ్ మొదలుకొని మహారాష్ట్ర, హరియాణాల వరకూ ఎన్ని ఉదాహరణలైనా చూపొచ్చు. ఏపీ సంగతే తీసుకుంటే... అక్కడ ఓటింగ్‌కు గడువు ముగిసి కేవలం ప్రాంగణంలో ఉన్న వారితో పోలింగ్ పూర్తి చేయటానికి అర్ధరాత్రి వరకూ సమయం పట్టింది. అలా వేచివున్నవారి సంఖ్య ఏకంగా 51 లక్షలు! ఇది నమ్మేలా ఉందా? ఇక పోలింగ్ శాతంపై మొదటి, చివరి ఈసీ ప్రకటనల్లోని అంకెల మధ్య 12.5 శాతం తేడావచ్చింది. ఇది గతంలో ఎప్పుడూ ఒక శాతం మించిలేదు. ఇందువల్ల సగటున ఒక్కో అసెంబ్లీ స్థానంలో అదనంగా 28,000 ఓట్లు, లోక్‌సభ స్థానంలో 1.96 లక్షల ఓట్లు అమాంతం పెరిగి పోయాయి. తటస్థ సంస్థల లెక్కల ప్రకారం ఇది 87 అసెంబ్లీ స్థానాల గెలుపోటముల్ని తారుమారు చేసింది! వేరే రాష్ట్రాల్లోనూ ఇలాంటి ధోరణే కనబడిందని అక్కడి విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ సందేహాలకు సక్రమమైన జవాబు చెబితే బిహార్‌లో చేపట్టిన 'సర్'పై పెద్దగా అభ్యంతరాలు వచ్చేవి కాదేమో! కానీ ఆ సంస్థ తనకు తోచినప్పుడు మాట్లాడటం తప్ప జవాబుదారీతనాన్నీ, బాధ్యతాయుత వర్తననూ కనబరచటం లేదు. సందేహాలు పటాపంచలు చేద్దామన్న పట్టుదలను ప్రదర్శించటం లేదు. ఈసీ న్యాయబద్ధంగానే వ్యవహరిస్తున్నాననుకోవచ్చు. కానీ అలా అందరూ అనుకునేలా తన వ్యవహార శైలి వుండాలి. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థకైనా ఇది తప్పనిసరి. అందునా ప్రభుత్వాల తలరాతలను మార్చే కీలకమైన వ్యవస్థగా ఉన్న ఈసీకి ఇది మరింత ప్రాణప్రదం. దేశంలో ఉత్తరప్రదేశ్, బిహార్‌ల నుంచి వలసలు ఎక్కువుంటాయి. అలాంటిచోటఇంత తక్కువ వ్యవధిలో ఎక్కడెక్కడినుంచో పనులు మానుకుని వచ్చి ఓటర్లుగా నమోదు చేసు కోవటానికి అవసరమైన పత్రాలు సేకరించి సమర్పించటం బడుగు జీవులకు సాధ్యమేనా? అందుకే సర్వోన్నత న్యాయస్థానం సూచించిన ఇతర ప్రత్యామ్నాయాల గురించి కూడా ఈసీ పరిశీలించాలి. ఈ మాదిరి సవరణకు దేశవ్యాప్త ఆదరణ లభించాలంటే ఇది తప్పనిసరి.

# సింగరేణి విద్యుత్ వెంటనే పునరుద్ధరించాలి



కార్మికులకు కరెంట్ లేక తీవ్ర ఇబ్బందులు..
జీఎం మందమరితో మాట్లాడిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి,జూలై27(సూర్యరేఖ)** బెల్లంపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గడ్డం వినోద్ ఎమ్మెల్యే, బెల్లంపల్లి దృష్టికి హనుమాన్, టేకుల,కన్నాల బస్తీలలో సింగరేణి విద్యుత్ నిలిపివేసి గత పది రోజులు అవుతుంది.ఇట్టి విషయాన్ని బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.వెంటనే ఎమ్మెల్యే స్పందించి సింగరేణి జీఎం.మందమర్రితో మాట్లాడడం జరిగింది. వెంటనే కరెంటు సరఫరాను పునరుద్ధరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో అను మునుమంద రమేష్ ,సీనియర్ నాయకులు,బండి రాము,కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షుడు చిట్యాల మధు,మాజీ కౌన్సిలర్లు ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ధన్యవాదాలు తెలిపారు.

## కెమికల్ హనుమాన్ ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం..



**బెల్లంపల్లి,జులై27(సూర్యరేఖ)**జూలై 29న శ్రావణమాసం "నాగ పంచమి" సందర్భంగా కెమికల్ హనుమాన్ ఆలయంలో 108 మంది భక్తులచే సామూహిక హనుమాన్ చాలీసా పరాయణం,108 ఆలయ ప్రదక్షిణల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.కావున భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ప్రధాన అర్చకులు రాంభట్ల హరీష్ శర్మ భక్తులను సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ దైవ కృపకు పాత్రులు కాగలరని భక్తులను కోరారు.

## నందిగామలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక..



**నిజాంపేట,జూలై27(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఆదివారం రెడ్డి సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వై.ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా వై.నాగిరెడ్డి,కార్యదర్శిగా వై.నారాయణరెడ్డి,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రెడ్డి సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలంక క్రికెట్ టోర్నీకి ఎంపికైన నిజాంపేట యువకుడు..



**నిజాంపేట,జూలై27(సూర్యరేఖ)**శ్రీలంకలో నిర్వహించనున్న 50 బాల్స్ క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టనున్న 50 బాల్స్ క్రికెట్ ఇంటర్నేషనల్ సిరీస్ కు ఇంటర్ విద్యార్థి నిజాంపేట గ్రామవాసి చల్మెటి అరుణ్ ఎంపికయ్యాడు.అరుణ్ సిద్ధిపేటలోని గురుకృప కళాశాలలో సీఈసీ రెండో సంవత్సరం చదువుతున్నాడు.మెదక్ జిల్లాలో నిర్వహించిన హెచ్ సిఏ ఫ్రీ క్యాంపులో అరవింద్ ఇచ్చిన శిక్షణ స్ఫూర్తితో అరుణ్ గత కొంతకాలంగా దేశీయంగా నిర్వహిస్తున్న 50 బాల్స్ క్రికెట్ ఫెడరేషన్ మ్యాచ్లలో ఆఫ్ స్పిన్ బౌలింగ్ లో ఉత్తమ ప్రతిభ చూపుతున్నాడు.అతని ప్రతిభను గుర్తించి నిర్వాహకులు భారత జట్టు బృందంలో ఆటగాడికి అవకాశం కల్పించారు. సెప్టెంబర్ లో శ్రీలంకలో నిర్వహించనున్న ఐదు మ్యాచ్ ల సిరీస్ లో అరుణ్ ఆడనున్నాడు.దీంతో గ్రామానికి చెందిన యువకులు గ్రామస్తులు అరుణ్ అభినందిస్తూ రానున్న రోజుల్లో క్రీడాస్ఫూర్తినితో ఇండియా టీంకు సెలెక్ట్ కావాలని ఆల్ ది బెస్ట్ తెలిపారు.

## గ్రీన్ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభం





పనులను ప్రారంభించిన
నెమలి అనిల్ కుమార్

**ఉప్పల్,జూలై27(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో సంక్షేమ సంఘం నూతన భవన నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభం అయ్యాయి.ఈ కార్యక్రమానికి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ విచ్చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు,ఈ సందర్బంగా సంక్షేమ సంఘం సమావేశ భవనాన్ని నిర్మిస్తున్నందుకు గ్రీన్ హిల్స్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ... గ్రీన్ హిల్స్ కాలనీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త మల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి రంగారెడ్డి సంయుక్త కార్యదర్శి నెమలి సురేష్, శేఖర్,వెంకట్ రెడ్డి,హనుమంత్,శ్రీనివాస్ మాధవ్ అనిల్ హరి సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధాని 124వ మన్ కీ బాత్ వీక్షించిన దేవర వంశీ,రవి కుమార్



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై27(సూర్యరేఖ)** భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 124వ మన్ కీ బాత్ కార్యక్రమం బిజెపి గుడిమల్కాపూర్ డివిజన్ అభివృద్ధి కార్యాలయంలో కార్యక్రమం ఇంచార్జ్ రవి కుమార్ తో బిజెపి సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ నాంపల్లి నియోజకవర్గం పార్టీ శ్రేణులతో కలసి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ...పార్టీ అనుబంధ సంఘాల సభ్యుల నుండి చురుకైన భాగస్వామ్యం,ఉత్సాహం కనిపించిందన్నారు.ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికత,నెలవారీ ప్రసంగంలో పంచుకున్న సందేశాల పట్ల వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని కొనియాడారు.

# పోచమ్మ తల్లిని దర్శించుకున్న రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు





ఆలయ కమిటీతో కలిసి పూజలు

**ఉప్పల్,జూలై27(సూర్యరేఖ)** బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు.ఉప్పల్ నల్లచెరువు సమీపంలోని పోచమ్మ,నల్ల పోచమ్మ దేవాలయాలలో ఆలయ కమిటీ ప్రతి నిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.ఇప్పటికే రజితపరమేశ్వర్ రెడ్డి ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లను చేయించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. పోచమ్మ,నల్ల పోచమ్మ అమ్మవార్లకు దీవెనలు ఉప్పల్ ప్రజలపై ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు.

## ఏంటి సడెన్‌గా పెద్ది షూటింగ్‌కి బ్రేక్ ఇచ్చారు.. కారణాలు ఏంటంటే!

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో, 'ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. 'గేమ్ ఛేంజర్' చిత్రంతో నిరాశ చెందిన అభిమానులు ఇప్పుడు ఈ కొత్త సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. 'రంగస్థలం' తరహాలో మాస్, రా లుక్‌లో చెర్రీ కనిపించడంతో పాటు ఫస్ట్ లుక్, గ్లింప్స్‌తో సినిమాపై క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా రామ్‌చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది.ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ రామ్‌చరణ్‌కు జోడిగా నటిస్తోంది. ఇది రామ్ చరణ్‌తో చేస్తున్న తొలి తెలుగు సినిమా కావడంతో , ఈ కాంబోపై మంచి హైప్ ఏర్పడింది. తెరవెనుక బుచ్చిబాబు జెట్ స్పీడ్‌తో పని చేస్తున్నారు. ఇప్పటి వరకు సినిమాకు సంబంధించి 50 శాతం పైగా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులో వేసిన భారీ సెట్‌లో యాక్షన్ సీన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో చరణ్, జాన్వీ ఇద్దరూ పాల్గొంటున్నారు. షూటింగ్ బ్రేక్ సమయంలో, బుచ్చిబాబు జాన్వీ కలిసి హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో 'హరిహర వీరమల్లు' సినిమా వీక్షించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



**నిజాంపేట,జూలై27(సూర్యరేఖ)** మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామానికి చెందిన కంపె రాజు (35)ఆదివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని గ్రామ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా తక్షణ సహాయం కింద మృతుని కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నారాగౌడ్,వొజ్జ కనకరాజు,కొమురయ్య,దుండిగల లింగం ఐలయ్య, నవీన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వధుఃవరులను ఆశీర్వదించిన మధిర సత్యనారాయణ కుటుంభం..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 27(సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అరుణా బాయి,రమేష్ రాజారాం చౌగలే కుమారుడు మంగేష్,శీతల్,తో జియాగూడ సబ్జీ మండి గంగపుత్ర భవన్ లో జరిగిన వివాహవేడుకల్లో జియాగూడ ఇమంపురా నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ సతీమణి మధిర మాధవి,కూతురు ద్రువిక కుటుంభ సభ్యులతో పాల్గొని జ్ఞాపికను బహూకరించి అభినందనలతో వధుఃవరులను ఆశీర్వదించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం







**బెల్లంపల్లిలో ఘనంగా ఇందిర మహిళ శక్తి సంబరాలు..**

**ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి,జులై27(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల తిరుమల హిల్స్ ఆర్పి గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబురాలు ఆదివారం ఘనంగా జరిగాయి.స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,తో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు,రుణాల బీమా,ప్రమాద బీమా చెక్కులు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని బెల్లంపల్లి మండల్ నెన్నల్ కన్నెపల్లి భీమిని వేమనపల్లి తాండూర్,కాసిపేట మండలాల పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ,సెల్ఫ్ ఆధ్వర్యంలో వడ్డులేని రుణాలు,బ్యాంకు లింకేజీ,ప్రమాద బీమా రుణబీమా,మహిళా సంఘాల ద్వారా నడుపుతున్న ఆర్టీసీ బస్సుకు అద్దె చెల్లింపులు నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకుపోతున్నారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళాశక్తి పథకాన్ని ప్రారంభించారన్నారు. తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారన్నారు.గత ప్రభుత్వం మహిళా సంఘంలను పట్టించుకోలేదని చివరికి మూడు సంవత్సరాల వడ్డీని ఎగ్గొట్టినట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్,ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు,పెట్రోల్ పంప్,ధాన్యం కొనుగోలు,రైస్‌మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిర మ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు.మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.మహిళ సాధికారత,పేదలకు న్యాయం కోసం మన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు.ముందుగా మహిళలు ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్,లకు ఘనంగా స్వాగతం పలికి తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మక మైనది బతుకమ్మతో నిర్వహించి మహిళలతో కలిసి ఎమ్మెల్యే బతుకమ్మ పాటలకు నృత్య ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ కిషన్,డీపీఎం, స్వర్ణలత ప్రజాప్రతినిధులు మహిళ స్వయం సహాయక సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ ముచ్చర్ల మల్లయ్య బండి రాము బండి లక్ష్మణ్ నాతరి స్వామి కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి





**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**

**ఉప్పల్,జూలై 27(సూర్యరేఖ)** బోనాల పండుగను పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ లో మరల మైసమ్మ,పోచమ్మ ఆలయం, సాయిరాంనగర్ మజ్జిగౌరమ్మ ఆలయం,ఇందిరానగర్ నల్ల పోచమ్మ ఆలయం,కళ్యాణ్ పురి అంబేద్కర్ నగర్ పోచమ్మ ఆలయం,వెంకటేశ్వర కాలనీ అమ్మవారి ఆలయం చిల్కానగర్ శక్తి జిమ్ పక్కన ఉన్న పోచమ్మ ఆలయాలలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... బోనాల పండుగ పర్వదినాన అమ్మవారి ఆశీస్సులు ఉప్పల నియోజకవర్గం ప్రజలు అందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండే విధంగా అమ్మవారు ఆశ్చర్యదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు,గుడి కమిటీ సభ్యులు,మొదలగు వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్లోబల్ లీడర్ సర్వేలో విశ్వసనీయ నేతగా భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అగ్రస్థానం



## పాండు యాదవ్.

**నాంపల్లి,హైద్రాబాద్,జూలై27(సూర్యరేఖ)** మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అగ్రస్థానం సాధించారని బిజెపి గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షుడు పాండు యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాండు యాదవ్ మాట్లాడుతూ...ఈ సర్వేను జులై 4 నుంచి 10 తేదీల్లో నిర్వహించారని,మోదీకి 75 శాతం మంది మద్దతు లభించినట్లు బీజేపీ నేత అమిత్ మాలవీయ ఎక్స్లో పేర్కొన్నారన్నారని తెలిపారు.59శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీజే మ్యుంగ్ రెండో స్థానాన్ని దక్కించుకున్నారని 57 శాతం మద్దతుతో అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి,56 శాతంతో కెనడా ప్రధాని మార్క్ కార్నీ వరుసగా మూడు,నాలుగు స్థానాలు పొందారన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44 శాతంతో ఎనిమిదో స్థానానికి పరిమితమయ్యారని తెలిపారు.నరేంద్రమోదీకి 2021 సెప్టెంబరులో మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో 70 శాతం,2022లో 71శాతం మద్దతు లభించిందని,ఆ తర్వాత ఏప్రిల్, సెప్టెంబర్,డిసెంబర్లో నిర్వహించిన సర్వేల్లో 76 శాతం,2024 ఫిబ్రవరి సర్వేలో 78 శాతం చొప్పున భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆదరణ లభించిందని పాండు యాదవ్ కొనియాడారు.

## ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన కార్పొరేటర్ దర్శన్,ప్రభు పూజారి



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై27(సూర్యరేఖ)** భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమం బిజెపి పార్టీ జియాగూడ డివిజన్ కార్యాలయంలో జియాగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్,బిజెపి అనుబంధ సంస్థ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహా కార్యదర్శి ప్రభు పూజారి,గోల్కొండ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాజేందర్ డిగాన్ పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభు పూజారి మాట్లాడుతూ. విజ్ఞానం క్రీడలు సంస్కృతిక,భారత్ సాధించి విజయాలు ఇటీవల కాలంలో భారత్లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని,అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు.ఇటీవల శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్కు వెళ్లి భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో,గర్వంతో నిండిపోయిందని మోదీ పేర్కొన్నారన్నారు.చంద్రయాన్ 3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని, ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్పైన్పై ఆసక్తి చూపుతున్నారన్నారు.ఇన్స్పైర్ మనక్ అభియాన్ గురించి ప్రధాని మాట్లాడుతూ...ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమని అన్నారని ప్రభు పూజారి తెలిపారు.

## బెజ్జం యాదగిరి దశదినకర్మలో పాల్గొన్న తవిడ బోయిన గిరిబాబు



**ఉప్పల్,జూలై 27(సూర్యరేఖ)** రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జై భీమ్ సంఘం అధ్యక్షులు బెజ్జం యాదగిరి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను సానుభూతి తెలిపారు.వారి పిల్లల భవిష్యత్తుకు అన్ని రకాలుగా సహకరిస్తానని రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తవిడబోయిన గిరిబాబు తెలిపారు.దశదిన కార్యక్రమంలో పబ్బోజు బిక్షపతిచారి నేతాజీనగర్ కాలనీ అధ్యక్షులు చాంద్ పాష ,బీఆర్ఎస్ రామంతపూర్ డివిజన్ మాజీ అధ్యక్షులు రేపాక కుమారస్వామి,కాయ ఉపేందర్, పబ్బ గణేష్ ,పూస మల్లికార్జున్,జంగయ్య,వసంత్ తదితరులు పాల్గొని బెజ్జం యాదగిరికి నివాళులర్పించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి..

**ఏడుగురి పేకాట రాయుళ్ల అరెస్ట్..**

**రూ.38,150,ఆరు సెల్ ఫోన్లు,రెండు ద్విచక్ర వాహనాల సీజ్..**



**మందమర్రి,జులై 27(సూర్యరేఖ)**పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేశారు.పట్టణ ఎస్ఐ ఎస్.రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం ..మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతి నగర్ లో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు శివ అనే వ్యక్తి ఇంటిపై పోలీసులు దాడి చేసి, ఏడుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద లభించిన రూ. 38,150 నగదు, ఆరు సెల్ ఫోన్ లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం పరచుకుని సీజ్ చేశామని తెలిపారు. తన నివాసంలో పేకాట ఆడేందుకు అనుమతినిచ్చి, వారి నుండి కమీషన్ వసూలు చేస్తున్న ఇంటి యజమాని శివపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అరెస్టు చేసిన వారిలో పట్టణంలోని పాలచెట్టు ఏరియాకు చెందిన కట్టా దుర్గారావు,విద్యానగర్ కు చెందిన పుడమ శివ, విద్యానగర్ కు చెందిన గరిక కుమార్,రామన్ కాలనీ కి చెందిన మేకల రాజశేఖర్,మారుతినగర్ కు చెందిన కట్టా రమణ,విద్యానగర్ కు చెందిన తన్నీరు రవి, బెల్లంపల్లి బూడిదగడ్డ బస్తీకి చెందిన దాసరి నర్సయ్య,లను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ...పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామని,అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ ఆపరేషన్లో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్ తో పాటు ఏఎస్ఐ మిలింద్ కుమార్,కానిస్టేబుళ్ళు శ్రీనివాస్,రాకేష్,విశ్వనాథ్, కృష్ణ,చైతన్య ,లను సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి అభినందించారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,జూలై27(సూర్యరేఖ)** బోనాల ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉప్పల్ నియోజకవర్గం చిలకనగర్ డివిజన్‌లోని కుమ్మరి కుంట పోచమ్మ దేవాలయం,ఓల్డ్ చిలుకనగర్ మరల మైసమ్మ పోచమ్మ దేవాలయం శ్రీనగర్ కాలనీ 1 బంగారు మైసమ్మ దేవాలయం శ్రీ నగర్ కాలనీ 2 వరాల మైసమ్మ దేవాలయాలలో అమ్మవారిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు కొంపల్లి బాలరాజ్ ఆకిటి ఆగంరెడ్డి, నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ మంచాల రఘు, సత్యం,కిరణ్,మంగళ నాగరాజ్ బూత్కూర్ బాలచంద్ర,జగదీష్ ముదిరాజ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# హబ్సిగూడకు అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం





**హబ్సిగూడ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు.!**

**అభివృద్ధి పనులకు రూ12.61 కోట్లు మంజూరు..**

**ఉప్పల్,జులై 27 (సూర్యరేఖ)** ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి హబ్సిగూడ డివిజన్‌కు భారీగా నిధులను మంజూరు చేస్తున్నారు. నాడు మల్కాజిగి ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వ్యక్తిగా..నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఉప్పల్ లోని హబ్సిగూడ ప్రాంత అభివృద్ధికి రూ. 12.61 కోట్ల నిధులను మరోసారి కేటాయించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి రామంతపూర్ చెరువు వరకు నిర్మించే ఎస్ఎన్ డిపి వర్క్ పనులు ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, హబ్సిగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలాభిషేకం చేశారు. హబ్సిగూడ డివిజన్ లో ప్రజలకి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆగిరెడ్డి,సుధాకర్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్ వెలిగుట్ట టెంపుల్ డైరెక్టర్ ప్యాట మురళి ముదిరాజ్ రామాలయం టెంపుల్ చైర్మన్ బాబు,సాలొమాన్ బాబు అభయాంజనేయ స్వామి టెంపుల్ డైరెక్టర్ రఘు పటేల్,ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఆకుల సురేష్ రాజు జావీద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డివిజన్ అఖిల్ సాయి సుమిత్ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు






## అరుణోదయ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**మందమర్రి,,జులై27(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని అరుణోదయ ఉన్నత పాఠశాలలో 1999 2020 సంవత్సరంలో పదోవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అపూర్వ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. మండలంలోని మేడారం శివసాయి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథులుగా 2012 గ్రూప్ ఫస్ట్ బ్యాచ్ కు చెందిన సౌత్,వెస్ట్ జోన్ హైదరాబాద్ సిటీ పోలీస్ డిసిపి జి. చంద్రమోహన్,సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి హాజరయ్యారు. 25 సంవత్సరాల విరామం అనంతరం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన వేడుకకు ఎక్కడెక్కడో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఒక్క చోట చేరి సందడి చేశారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలతో ఆత్మీయంగా పలకరించుకొని, గత స్మృతులను,పాఠశాలలో చేసిన అల్లరి పనులను స్మరించుకుని సందడి సందడిగా గడిపారు. సుదీర్ఘ విరామం అనంతరం బాల్య మిత్రులు అందరూ ఒకచోట కలవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విజ్ఞానం,నైతిక విలువలు, విద్యాబుద్ధులు నేర్పి తమ జీవితాలను మలుపు తిప్పిన గురువులను వేదికపైకి ఆహ్వానించిన విద్యార్థులు, పూలమాలు శాలువాలతో ఘనంగా సత్కరించి,కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక వేడుకలు,నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ ఆద్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ..



**మందమర్రి,జులై 27, (సూర్యరేఖ)** జాతీయత భావాన్ని పెంపొందించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా నెల చివరి ఆదివారం సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ ఆద్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు హఫీజ్ ఊరు రెహమాన్ మాట్లాడుతూ .ప్రతి నెల చివరి ఆదివారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా కలిసి ఉండేందుకు ఈ పతాక ఆవిష్కరణ దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ మందమర్రి పట్టణ అధ్యక్షులు సొత్తుకు ఉదయ్ కుమార్ ఉపాధ్యక్షులు ఆలం శంకర్ ప్రధాన కార్యదర్శి పాష,మండల నాయకులు నాంపల్లి వేణు,నిజాం,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతల ప్రభు కుటుంబం ఆధ్వర్యంలో కట్ట మైసమ్మతల్లికి మారు బోనం



**నాంపల్లి,జూలై27(సూర్యరేఖ)**జియాగూడ డివిజన్ పరిధిలో కొలువైన కట్ట మైసమ్మ తల్లికి ఆలయ మాజీ కోశాధికారి చింతల ప్రభు వారి కుమారులు ప్రవీణ్,నవీన్ కుటుంబం కట్ట మైసమ్మ తల్లికి మారు బోనం నైవేద్యం సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల ప్రభు మాట్లాడుతూ..దేశంలో పంటలు పుష్కలంగా పండి రైతులు సంతోషంగా ఉండాలని,రైతులు సంతోశంగా ఉంటే దేశ ప్రజలు సుఖ సంతోశాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సబ్జిమండి గంగపుత్ర సంఘం అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్,చిత్రపతి శివాజీ మహారాజ్ సేవాదళ్ అధ్యక్షులు గుడబోయిన శంకర్,ప్రధాన కార్యదర్శి గుడుమని చంద్ర కాంత్,సభ్యులు గుర్రం శివశంకర్,వికాస్, ప్రణయ్ తదితరులు పాల్గొని అమ్మతల్లి ఆశీసులు పొందారు. ఈ సందర్భముగా కట్ట మైసమ్మ తల్లి ఆలయ మాజీ కోశాధికారి చింతల ప్రభు వారి కుమారులు ప్రవీణ్,నవీన్ లు అతిథులను శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలను బహూకరించారు.

## వికలాంగుల సభ విజయవంతం చేయండి

**రేపు మెదక్ జిల్లా కేంద్రంలోనీ సాయి బాలాజీగార్డెన్ లో వికలాంగుల జిల్లా సన్నాహక సభ**



**చేగుంట,జూలై27(సూర్యరేఖ)** చేగుంట పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మెదక్ జిల్లా వికలాంగుల పోరాట సమితి కోశాధికారి బాలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సోమవారం మెదక్ లోని బాలాజీ గార్డెన్ లో వికలాంగుల జిల్లా సన్నాహక సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వికలాంగులకు ఎన్నో విధాలుగా ప్రభుత్వపరంగా వచ్చే సౌలభ్యాల గురించి పోరాటం చేస్తూ ఉన్నాడని,అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు అయిపోతుంది కానీ ఇప్పటివరకు వారు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని వికలాంగులకు రూ. 4 వేల నుంచి రూ. 6 వేల పెన్షన్ ఇస్తామన్నారు. బీడీ కార్మికులకు,వృద్ధులకు,వితంతువులకు రూ. 2 వేల నుంచి రూ. 4 వేలు ఇస్తామన్నారు,కానీ ఇప్పటివరకు నెరవేర్చలేదనీ అందువలన సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో వికలాంగుల సన్నాహక సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున చేగుంట మండల కేంద్రంలోని వికలాంగులు వితంతువులు,బీడి కార్మికుల్తో పాటు చేగుంట మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వికలాంగులు,వితంతువులు,బీడీ కార్మికులు అందరూ తప్పనిసరిగా సభకు రావాలని పిలుపునివ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు,వివిధ గ్రామాల వికలాంగులు,వితంతువులు,బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ రంగారెడ్డి జిల్లా మహిళ మోర్చ కార్యదర్శి వెంకటేశ్వరమ్మ





**రాజేంద్రనగర్,జులై 27(సూర్యరేఖ)** ప్రధాని మోడీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన టీవీలో మన్ కీ బాత్ ను బిజెపి రంగారెడ్డి జిల్లా మహిళ మోర్చ కార్యదర్శి వెంకటేశ్వరమ్మ నాయకులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ దేశంలో జరుగుతున్న అనేక గుణాత్మక మార్పులను వివరించారని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు. ఆజాద్ అమృత్ మహోత్సవాల్లో భాగంగా ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటి సంరక్షించాలని,ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని సూచించారు.

# మల్లాపూర్ థీమ్ పార్కులో మౌలిక వసతులు కల్పించాలి







## మల్లాపూర్ మాజీ కార్పొరేటర్ కేశవరం ఆంజనేయులు

**ఉప్పల్,జూలై27(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ లో లక్షలాది రూపాయలు వెచ్చించి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన థీమ్ పార్కులో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మౌలిక వసతులు కరువయ్యాయి. అద్భుతంగా నిర్మించిన ఈ పార్కు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు,పిల్లలు,విద్యార్థులు వస్తున్నారు. అయితే అధికారుల నిర్లక్ష్యం మూలంగా త్రాగడానికి మంచి నీరులేక పిల్లలు బోర్ నీళ్లు తాగాల్సిన దుస్థితి నెలకొంది.మౌలిక వసతుల పర్యవేక్షణలో అధికారులు విఫలమయ్యారని మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు ఆరోపించారు.సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన పార్కులో మౌలిక వసతులను పర్యవేక్షించడంలో అధికారులు చొరవ చూపడం లేదని అన్నారు. పార్కుకు వచ్చే ప్రజలకు,పిల్లలకు తాగేందుకు మంచినీటి వసతులు కల్పించాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.అలాగే పార్కులో ఉన్న బాత్ రూమ్,లకు డోర్లు లేకపోవడం వల్ల పార్కుకు వచ్చే ప్రజలు ఇబ్బందులకు లోనవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.పార్కు పర్యవేక్షణ కోసం అధికారులు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.పార్కులు మౌలిక వసతుల మనకోసం సరియైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల లక్షలాది రూపాయలు హెచ్చించి ఏర్పాటుచేసిన పార్కు ప్రయోజనం వృధా అవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కులు తాగడానికి మంచినీరు బాత్రూములకు డోర్లు బిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ



**మందమర్రి,జులై 27(సూర్యరేఖ)** మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీలో అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ (ఆహార భద్రత) కార్డులను ఎంపీడీవో ఎన్.రాజేశ్వర్ పంపిణీ చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...రేషన్ కార్డు అనేది పేదల కల అని, రేషన్ కార్డులు లేక పథకాలకు దూరంగా ఉన్నవారికి ప్రభుత్వ నిర్ణయంతో పేదలకు ప్రయోజనాలు దక్కనున్నాయని తెలిపారు. నూతనంగా రేషన్ కార్డు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి,గృహ జ్యోతి,పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తాజాగా అవకాశం కల్పించిందని తెలిపారు. మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని,అర్హులైన వారికి రేషన్ కార్డు రాని పక్షంలో మరల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరీష్,రేషన్ డీలర్ బి.లింగయ్య ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసు సంతోష్ కుమార్,పెంచాల రాజలింగు,నీలం ఆనంద్, కాపురపు సతీష్,గోసిక వినయ్ కుమార్ నీలం రవి, సుధమల్ల శ్రీనివాస్ బేర నాగరాజ్ లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ తో ప్రజలకు విలువైన సమాచారం





బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి

**రాజేంద్రనగర్,జులై27(సూర్యరేఖ)** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమంతో దేశ ప్రజలందరికీ విలువైన సమాచారాన్ని అందించడం జరుగుతుందని బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు.మోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా 124వ ఎపిసోడ్ ను అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ శివానగర్ కాలనీలో బూత్ నంబర్ 238లో అత్తాపూర్ డివిజన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు సులిగే మల్లేష్ నివాసంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాని విలువైన సంభాషణను విన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ. 21వ శతాబ్దపు భారతదేశంలో సైన్స్ ఒక కొత్త శక్తితో ముందుకు సాగుతోందని కొన్ని రోజుల క్రితం మన విద్యార్థులు ఇంటర్నేషనల్ కెమిస్ట్రీలో ఒలంపియాడ్స్ మెడల్స్ గెలిచారన్నారు.సందీప్ కుచి,దేవేష్ పంకజ్ దేవదత్ ప్రియదర్శి ఉజ్వల్ కేసరి ఈ నలుగురు భారతదేశానికి ఖ్యాతి తెచ్చారని అన్నారు.గణిత విభాగంలో కూడా భారతదేశం తన గుర్తింపును మరింత బలోపేతం చేసుకుందన్నారు. ఆస్ట్రేలియాలో జరిగిన ఇంటర్నేషనల్ మ్యాథమెటికల్ ఒలంపియాడ్ లో మన విద్యార్థులు 3గోల్డ్ మెడల్స్,2 సిల్వర్ మెడల్స్,ఒక బ్రాంజ్ మెడల్ సాధించారని నరేంద్ర మోడీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ అండ్ శక్తి కేంద్రం ప్రముఖ్ సాబాద విజయ్ కుమార్,బూత్ అధ్యక్షులు బీట్కూరి సతీష్,సులిగే శ్రీనివాస్,సులిగె బాలకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకునిపై అసత్య ప్రచారాలు మానుకోవాలి....

- ఖబర్దార్ బీఆర్ఎస్ నాయకుల్లారా..
- కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్..



**కొల్చారం,జులై27(సూర్య రేఖ):**అనునిత్యం ప్రజల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి ఆవుల రాజిరెడ్డి అని కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన కొల్చారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొల్చారం మండలంలో ఏ ఒక్క గ్రామానికి కూడా డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన పాపాన పోలేదని,ఉచిత కరెంటు,గ్యాస్ సబ్సిడీ,మహిళలకు ఉచిత ప్రయాణం,అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వారన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజలను ఎంతో మోసం చేసిందని,వాళ్ల కార్యకర్తలు,జేబులు నింపుకోవడానికి పని చేశారు,తప్ప ప్రజల గురించి ఆలోచించినా పాపాన పోలేదని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విరుచుకుపడ్డారు.ఏది ఏమైనా ప్రజల కోసం పోరాడే రాజిరెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు.ఏది ఏమైనాప్పటికీ ఆలోచించి మాట్లాడే తప్ప అనవసరమైన మాటలు మాట్లాడి ప్రజలను తప్పుదోవే పట్టించే ప్రయత్నం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మళ్ళీ వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పి టైం దగ్గర పడుతుందని వారన్నారు.ఖబర్దార్ బీఆర్ఎస్ నాయకుల్లారా...మళ్లీ కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే ఖబర్దార్ అంటూ. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సవాలు విసిరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్,సీనియర్ నాయకులు గజిని వెంకట్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి,మాజీ సర్పంచ్లు శ్రీనివాస్,గడ్డమీది నాగరాణి నర్సింలు,మాధవి శ్రీశైలం,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి,గాజుబోయిన అశోక్,ఆగం గౌడ్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి నష్టం,ప్రాణ నష్టం సంభవించకముందే విద్యుత్ అధికారులు అలసత్వం వీడాలి

ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి



**మందమర్రి,జులై27(సూర్యరేఖ)** విద్యుత్ తీగలపై ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని పలుమార్లు మొరపెట్టుకున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని,ఆస్తి నష్టం,ప్రాణనష్టం సంభవించక ముందే విద్యుత్ అధికారులు స్పందించి కరెంట్ తీగలపై నుంచి కొమ్మలను తొలగించాలని,లేని పక్షంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దూలం శ్రీనివాస్ తో కలిసి పర్యటించిన సంకె రవి దొరల బంగ్లా,ఊరు రామకృష్ణాపూర్ దారుల్లో ఉన్న విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు ప్రమాదకరంగా మారి,ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని ప్రాంత వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి,చెట్ల కొమ్ములను తొలగించని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దొరల బంగ్లా,ఊరు రామకృష్ణాపూర్ ప్రాంతవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరికొండ వెంకటేష్ జన్మదిన వేడుకలు..



**రాజేంద్రనగర్, జులై27 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరికొండ వెంకటేష్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మైలార్ దేవుల పల్లి డివిజన్ గగన్ పహాడ్ బస్తీలోని ఆయన ఆఫీసులో పార్టీ నాయకులు అభిమానులు స్నేహితుల సమక్షంలో శాలువా తో సన్మానించి భారీ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శీలం తిరుపతిరెడ్డి,సూరెడ్డి సాయిరెడ్డి,శీలం జగన్మోహన్ రెడ్డి,ఔరది రమేష్ ముదిరాజ్,పట్లోల శ్రీధర్ రెడ్డి, మాడపాటి కిషోర్,సూరెడ్డి సాయి కృష్ణారెడ్డి,మెక్కొండ ప్రేమ్ రాజ్,సిద్దు,బాజీరావు, తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**ఎమ్మెల్యేను కోలిసి విన్నవించిన బాబుల్ రెడ్డినగర్ కాలనీవాసులు**



**రాజేంద్రనగర్,జులై27(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను బాబుల్ రెడ్డినగర్ వాసులు కోరారు.ఈ మేరకు ఆదివారం కాలనీవాసులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా ఎదురవుతున్న సమస్యలు,చేపట్టాల్సిన చర్యలను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ...బాబుల్ రెడ్డినగర్ ప్రాంతంలో కొత్త యూటర్న్ ఏర్పాటు చేయాలన్నారు.తాము బాబుల్ రెడ్డినగర్,దాని పరిసర కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యను ఆయన దృష్టికి తీసుకురావాలని కోరారు.గతంలో పాలేడియం ఫంక్షన్ హల్ ముందు ఒకటి,సోలిటరీ స్కూల్ దగ్గర రింగ్‌రోడ్ పై ఒక యూటర్న్‌లు ఉండేవని వాటిని మూసివేశారన్నారు.అయితే ఇప్పుడు ప్రజలకు అరాంఘర్ వైపు వెళ్లేందుకు చాలా దూరం తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇది సమయం,ఇంధనం,భద్రత వంటి విషయాల్లో 6 కాలనీల ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తోందన్నారు.ముఖ్యంగా రైల్వేస్టేషన్ నుంచి వెళ్ళకుండా రైల్వే వాళ్ళు గోడ కట్టారని,తాము పాత యూటర్న్ మళ్లీ తెరవాలని కోరారు.కానీ సోలిటరీ స్కూల్ పాయింట్‌ను దాటి కొద్దిగా ముందుగా కొత్తగా ఒక సురక్షితమైన యూటర్న్ ఏర్పాటుకు అన్ని కంప్లీట్ చేశారన్నారు.ఇటీవల నుంచి దాని మూసివేయడానికి అధికారులు డివైడర్ గోడ కు స్టీల్ అల్లారని,దాన్ని కట్టకుండా ప్రజలు సౌకర్యం కోసం అందుబాటులోకి తేవాలని కోరారు.ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు కాలనీవాసులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సోమ శ్రీనివాస్,అక్కెం రఘుయాదవు కాళిదాసు జగన్ హనుమంత్ సాగర్ మల్లేష్ లక్ష్మణ్ కేఎస్ రెడ్డి సోమ సందీప్ గుప్తా సురేష్ శంకర్ నవీన్ గుప్తా రవి మల్లు శేఖర్ రఘువీర్ రాజకుమార్ ఆకుల శ్రీనివాస్ గుప్తా సింహాద్రి ఆనంద్ సాగర్ సునీల్ సన్నీ నాగబాబు తదితరులు పాల్గొన్నారు

# శివరాంపల్లి పాఠశాల కేంద్రంగా ఉపాధ్యాయులకు రెండు రోజుల ట్రైనింగ్






రాజేంద్రనగర్,జులై27(సూర్యరేఖ) శ్రీసరస్వతి విద్యాపీఠం భాగ్యనగర్ విభాగ్ నిరంతర ప్రాథమిక ప్రశిక్షణ ట్రైనింగ్ 3,4,5 తరగతులను బోధించే ఆచార్యులకు శివరాంపల్లి పాఠశాల కేంద్రంగా రెండు రోజుల ట్రైనింగ్ నిర్వహించారు.అందులో భాగంగా మొదటి రోజు ట్రైనింగ్ ను రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గున్నాల దశరథ్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాజా నరసయ్య,రాఘవేందర్,పెండ్యాల చంద్రమోహన్,కమిటీ అధ్యక్షులు చంద్రారెడ్డి ప్రారంభించారు.వందన కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి అనిల్,కమిటీ కోశాధికారి శీలాసంతోష్ కుమార్,భాగ్యనగర్ అన్ని పాఠశాలల ఆచార్యులు 95 మంది ట్రైనింగ్ లోపాల్గొన్నారు. వందన కార్యక్రమంలో పెండ్యాల చంద్రమోహన్ శిశు మందిరాలతో తనకున్న అనుబంధం గురించి వివరించారు.శిక్షణలో

టెస్ట్ బుక్స్ రివ్యూ,మోడల్ లెసన్స్,యూనిట్,లెసన్ ప్లాన్స్,విద్యార్థులు ఆ తరగతిలో సాధించవలసిన సామర్థ్యాల గురించి కాలాంశాలు సబ్జెక్ట్ వారిగా వివరించారు. భాగ్యనగర్ విభాగ్ అక్డమిక్ ఇంచార్జ్ కాసోజు భూషణ్ ట్రైనింగ్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆచార్యులకు లెర్నింగ్ ఔట్ కమ్స్ కాలాంశం తీసుకోవడం జరిగింది.శనివారం మొదటి రోజు ట్రైనింగ్ 9 గంటలకు ప్రారంభమై 5 గంటలకు ముగిసింది. భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి 2 వ రోజు ట్రైనింగ్ విరివింటి రవీంద్రశర్మ జిల్లా కార్యదర్శి గున్నాల దశరథ్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ అమరేందర్ మా పాఠశాల ప్రభారి బాల వంశీకృష్ణ,సమితి సభ్యులు జనార్దన్ రెడ్డి,రావిచెట్టు యాదిరెడ్డి పాఠశాల ప్రధానాచార్యులు కావలి శ్రీనివాస్ భాగ్యనగర్ విభాగ్ అన్ని పాఠశాలల ఆచార్యులు 95 మంది పాల్గొన్నారు.రామయ్య హాస్పిటల్ అధినేత డాక్టర్ అమరేందర్ మాట్లాడుతూ. ప్రాథమిక విద్యార్థులకు బోధించే ఆచార్యులు వారి ఎదుగుదలకు పునాది వంటి వారు అని కొనియాడారు.రెండవ రోజు ట్రైనింగ్ లో సబ్జెక్టు వారీగా మైక్రో టీచింగ్ ఆక్టివిటీస్,సిలబస్ బోధనా పద్ధతులు ఐసీటీ యూసేజ్,తెలుగు,హిందీ ఇంగ్లీష్,గుండ్రని రాతపై శిక్షణ ఇచ్చారు.ఈ ట్రైనింగ్ 4 గంటలకు ముగిసినది.ముగింపు కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పరమానంద బన్సల్ పాల్గొన్నారు. నేర్చుకున్న అన్ని విషయాలను పాఠశాలలో అమలుపరచాలని ముగింపు సందేశం ఇచ్చారు.

# భారీవర్షాల మధ్య సిద్దిపేట నుండి కర్నాటకకు 42 రైలు బోగీల కక్కుళ్లు పంపిణీ





**సిద్దిపేట, జూలై 27( సూర్యరేఖ)** గత నాలుగు రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నప్పటికీ ఆహార సంస్థ (ఎఫ్ సిఐ)యొక్క నిబద్ధత సమన్వయం ఫలితంగా,సిద్దిపేట రైల్వే గూడ్స్ షెడ్ నుండి కర్నాటకలోని కోప్పల్ ఎఫ్‌సిఐ ఫుడ్ స్టోరేజ్ డిపోకు 42 బోగీల రా ఫోర్టిఫైడ్ రైస్ కర్నల్స్ (ఎఫ్ఆర్ కె)తో కూడిన రైలు విజయవంతంగా పంపిణీ చేయబడింది.ఈ రైస్ స్టాక్ ఎస్ డబ్ల్యూసి హబ్సిపూర్ గోదాంనుండి ట్రక్కుల ద్వారా రైల్వే లోడింగ్ పాయింట్‌కు తరలించబడింది.భారీ వర్షాల మధ్య లోడ్ చేయబడిన 90కు పైగా ట్రక్కులు, మట్టిబారిన మార్గాల ద్వారా ప్రయాణించాయి.200 మందికి పైగా కూలీలు చిత్తశుద్ధితో పనిచేసి రైలు బోగీల లోడింగ్ విజయవంతంగా పూర్తి చేశారు. వర్షపు నీటితో బస్తాలు తడిచిపోకుండా ఉండేందుకు



ఎఫ్ సిఐ,డబ్ల్యూసి మరియు హ్యాండ్లింగ్ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ ఉన్నత శ్రద్ధ వహించారు. ట్రక్కులు మరియు బస్తాలపై పాలిథీన్ షీట్లు వేసి తడవకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.దీని ద్వారా ధాన్య నాణ్యత పూర్తిగా కాపాడబడింది.గత రెండు మూడు సీజన్లలో ఖరీఫ్ మరియు రబీ పంటల కాలాల్లో సిద్దిపేట జిల్లాలో వరి దిగుబడి నమోదైంది.తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా రైస్ మిల్లర్ల నుండి వరి కొనుగోలు చేసి,ఎఫ్ సిఐ హైరెడ్ గోదాంలలో (హబ్సిపూర్,చెర్ల అంకిరెడ్డిపల్లి గుర్రలగొండీ గజ్వేల్ చెబర్తి) భద్రంగా నిల్వ చేసింది.ఈ బియ్యం ఉత్పత్తి ఎక్కువగా ఉన్న తెలంగాణ నుండి అపరిపూర్ణ ధాన్య ఉత్పత్తి కలిగిన కర్ణాటక, తమిళనాడు కేరళ ఝూరండ్ బీహార్ వంటి రాష్ట్రాలకు తరలించబడుతోంది.ఈ విధంగా తెలంగాణ దేశానికి నాణ్యమైన బియ్యం అందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా రైలు లోడింగ్ విజయవంతంగా నిర్వహించిన ఎఫ్ సిఐ దేశ భద్రత కోసం తన నిబద్ధతను మరోసారి రుజువు చేసింది. ఎఫ్ సిఐ, డబ్ల్యూసి మరియు హెచ్ టి కాంట్రాక్టర్ సిబ్బంది చూపిన కష్టపడి పనిచేసే తత్వం అభినందనీయమైనది.

# మార్క్ మామతో జతకట్టిన మాస్టర్ మైండ్




ఏఐ యుగం మొదలైన తర్వాత మారుమోగిపోయిన పేరు చాట్ జీపీటీ. అది చేస్తున్న చిన్నపాటి పనులకే ఆశ్చర్యపోతుంటే.. భవిష్యత్తులో అది ఊహించని విధంగా పనిచేస్తుందని టెక్ నిపుణులు అంటున్నారు. అయితే సోషల్ మీడియాలో రారాజుగా ఉన్న మెటా అధినేత మార్క్ జూకర్‌బర్గ్ సైతం ఏఐదే భవిష్యత్తు అని అర్థం చేసుకున్నాడు. మెటా ఏఐని కూడా లాంచ్ చేశాడు. దాన్ని మరింత తీర్చిదిద్దేందుకు ఓ మాస్టర్ మైండ్‌ను తన కంపెనీలోకి తీసుకొచ్చాడు. అతనెవరో కాదు చాట్ జీపీటీ కో క్రియేటర్ షెంగ్జియా జావో. ఇతను తాజాగా మెటా ప్లాట్‌ఫామ్స్ సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌కు చీఫ్ సైంటిస్ట్‌గా నియమితుడయ్యాడు. ఈ పాత్రలో షెంగ్జియా నాతో, అలెక్స్‌తో నేరుగా కలిసి మా కొత్త ల్యాబ్ కోసం పరిశోధన ఎజెండా, శాస్త్రీయ దిశను నిర్దేశిస్తారు అని జుకర్‌బర్గ్ థ్రెడ్స్ పోస్ట్‌లో మెటా చీఫ్ ఆఫీసర్ అలెగ్జాండర్ వాంగ్‌ను ప్రస్తావిస్తూ పేర్కొన్నాడు. ఇటీవలి వారాల్లో ఓపెన్‌ఏఐ నుండి మెటాకు మారిన అనేక మంది పరిశోధకులలో ఆయన ఒకరు, అధునాతన అంతరాన్ని తగ్గించడానికి జుకర్‌బర్గ్ ప్రత్యర్థుల నుండి దూకుడుగా నియామకాలు తీసుకుంటున్నందున విస్తృత ప్రతిభ ఆయుధ పోటీలో భాగంగా మారింది. మెటా అగ్రశ్రేణి పరిశోధకులను ఆకర్షించడానికి సిలికాన్ వ్యాలీ అత్యంత లాభదాయకమైన వేతన ప్యాకేజీలు, అద్భుతమైన స్టార్టప్ ఒప్పందాలను అందిస్తోంది. ఈ వ్యూహం దాని లామా 4 మోడల్ పేలవమైన పనితీరును అనుసరిస్తుంది. మెటా తన లామా మోడల్స్, దీర్ఘకాలిక కృత్రిమ జనరల్ ఇంటెలిజెన్స్ ఆశయాలపై పనిని ఏకీకృతం చేయడానికి ఇటీవల సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌ను ప్రారంభించింది. డీప్ లెర్నింగ్ మార్గదర్శకుడు యాన్ లెకున్ నేతృత్వంలోని మెటా స్థాపించబడిన పరిశోధన విభాగం నుండి విడిగా పనిచేసే ల్యాబ్‌కు జావో సహ వ్యవస్థాపకుడు. మెటా "కంప్లీట్ జనరల్ ఇంటెలిజెన్స్"ని నిర్మించడం, దాని పనిని ఓపెన్ సోర్స్‌గా విడుదల చేయడం లక్ష్యంగా పెట్టుకుందని జుకర్‌బర్గ్ అన్నారు. ఈ వ్యూహం కమ్యూనిటీలో ప్రశంసలు అందుకోవడతో పాటు ఆందోళనను పెంచింది. అయితే జావో రాకతో భవిష్యత్తులో చాట్‌జీపీటీకి మెటా కళ్లెం వేస్తుందని టెక్ నిపుణులు భావిస్తున్నారు.

# పీకల్లోతు కష్టాల్లో టీమిండియా.. నిలబడిందా అద్భుతమే!



మాంచెస్టర్ టెస్ట్‌లో టీమిండియా పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. చివరి రోజు భారత్ తొలి సెషన్‌లోనే ఓవర్‌నైట్ బ్యాటర్లు కేఎల్ రాహుల్ (90), శుభ్‌మన్ గిల్ (103) వికెట్లు కోల్పోయింది. ఆట ప్రారంభమైన కొద్ది సేపటికే కేఎల్ రాహుల్ ఔటయ్యాడు. బెన్ స్టోక్స్ అద్భుతమైన బంతితో రాహుల్‌ను ఎల్బీడబ్ల్యూ చేశాడు. రికార్డు సెంచరీ పూర్తి చేసిన వెంటనే శుభ్‌మన్ గిల్ కూడా పెవిలియన్‌కు చేరాడు. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో వికెట్‌కీపర్ జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి గిల్ నాలుగో వికెట్‌గా (222 పరుగుల వద్ద) వెనుదిరిగాడు. లంచ్ విరామం సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్ల నష్టానికి 223 పరుగులు చేసి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ఇంకా 88 పరుగులు వెనుక?పడి ఉంది. సుందర్ (21), రవీంద్ర జడేజా క్రీజ్‌లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో భారత్ గట్టెక్కడం దాదాపుగా అసాధ్యమనే చెప్పాలి. ఇంకా రెండు సెషన్ల ఆట మిగిలి ఉండగా.. భారత్ 6 వికెట్లను నిలుపుకోవాలి. సుందర్, జడేజా తర్వాత పంత్ బ్యాటింగ్‌కు వస్తాడని తెలుస్తుంది. ఈ ముగ్గురు ఔటైతే భారత్ ఖేల్ ఖతం అయినట్లే. ఈ మ్యాచ్‌లో ఓడితే భారత్ సిరీస్‌ను కూడా కోల్పోతుంది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఈ మ్యాచ్‌ను భారత్ డ్రా చేసుకునే అవకాశం లేదు.

**స్కోర్ వివరాలు..**

భారత్ తొలి ఇన్నింగ్స్- 358 ఆలౌట్ (సాయి సుదర్శన్ 61, జైస్వాల్ 58, పంత్ 54, స్టోక్స్ 5/72)

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్- 669 ఆలౌట్ (రూట్ 150, స్టోక్స్ 141, రవీంద్ర జడేజా 4/143)

భారత్ రెండో ఇన్నింగ్స్- 223/4 (ఐదో రోజు లంచ్ విరామం సమయానికి)

## కెప్టెన్‌గా ఒకే సిరీస్‌లో అత్యధిక స్కోర్.. చరిత్ర సృష్టించిన గిల్

భారత టెస్టు జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలి సిరీస్‌లోనే రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. బర్మింగ్‌హామ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో కదం తొక్కి సంచలనం సృష్టించిన గిల్.. మరో రికార్డు నెలకొల్పాడు. మాంచెస్టర్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో జట్టును గట్టెక్కించే ఇన్నింగ్స్ ఆడుతున్న సారథి.. 700 రన్స్‌తో చరిత్రకెక్కాడు. ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక రన్స్ కొట్టిన మొట్ట మొదటి భారత కెప్టెన్‌గా గిల్ అవతరించాడు. ఆటగాడిగా చూస్తే.. ఈ ఘనత సాధించినా నాలుగో ఇండియన్‌గా రికార్డు తన పేరిట రాసుకున్నాడీ యువ నాయకుడు. మాంచెస్టర్ టెస్టులో పీకల్లోతు కష్టాల్లో పడిన జట్టును ఆదుకునే పనిలో పడిన గిల్ అర్ధ శతకంతో రాణించాడు. ఈ సిరీస్‌లో 700 పరుగులకు చేరువైన అతడు.. లెజెండ్ సునీల్ గవాస్కర్ రికార్డు బద్ధలు కొట్టాడు. ఇక కెప్టెన్‌గా ఏడొందలకు పైగా రన్స్ చేసిన దిగ్గజాల సరసన నిలిచాడు గిల్. అతడి కంటే ముందు డాన్ బ్రాడ్‌మన్ గ్యారీఫీల్డ్ సోబర్స్, గ్రెగ్ ఛాపెల్, డేవిడ్ గోవర్, గ్రాహమ్ గూచ్, గ్రేమ్ స్మిత్‌లు ఈ మైలురాయిని సాధించారు.

ఒకే సిరీస్‌లో ఏడొందలు కొట్టిన భారత క్రికెటర్లు ఎవరంటే..?

సునీల్ గవాస్కర్ - వెస్టిండీస్‌పై 1971లో 774 పరుగులు.

సునీల్ గవాస్కర్ - వెస్టిండీస్‌పై 1978/79లో 732 పరుగులు.

యశస్వీ జైస్వాల్ - ఇంగ్లండ్‌పై 2024లో 712 రన్స్.

# సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి తీరు మార్చుకోవాలి








**హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ శవయాత్ర..**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెల్పల్లి నరేందర్**

**శంషాబాద్,జులై27(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి తీరు మార్చుకోవాలని బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెల్పల్లి నరేందర్ డిమాండ్ చేశారు.కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లో పాడి కౌశిక్ శవయాత్ర నిర్వహించారు.పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పాడి కౌశిక్ వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని అన్నారు.లేని పక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూసి ప్రజలు సంతోషిస్తున్నారని,వాటిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వం పై ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ కోటేశ్వర్ గౌడ్,ఆనంద్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు దయాసాగర్ రెడ్డి,సైనికేష్ ఆనంద్ అబ్బి,మణికంఠ సంజయ్ వర్ధన్ కిరణ్ ప్రేమ్ ఇరాఫాన్ ముష్రఫ్ విజయ్,జిల్లా ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు అసెంబ్లీ ఉపాధ్యక్షులు కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెద్దపులి దాడిలో లేగ దూడ మృతి..





**బెల్లంపల్లి,జూలై 27(సూర్యరేఖ)** ఆదివారం మధ్యాహ్నం ధర్మరావుపేట సెక్షన్ పరిధిలో వెంకటాపూర్ బీట్ రొట్టెపల్లి అటవీ శివారు ప్రాంతంలో మేతకు వెళ్లిన పశువులపై దాడికి పాల్పడి గోండు గూడకి చెందిన కురిసేంగ అచ్యుత్ రావు లేగదూడను చంపివేసిందని అటవీ క్షేత్రాధికారి బెల్లంపల్లి పూర్ణచందర్ తెలిపారు.బాధితుడికి నష్టపరిహారం త్వరలోనే చెల్లిస్తామని అటవీ ప్రాంతంలోకి పశువుల కాపరులు సమీప పంట చేనులో పనికి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని, పెద్దపులికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించిన అటవీ శాఖకు వెంటనే తెలియజేయాలని కోరారు. సమీప గ్రామాలలో దప్పు చాటింపును చేయించడం జరిగిందని తెలిపారు.

## అలయ్ బలయ్ లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ



**కామారెడ్డి,జూలై27(సూర్య రేఖ)** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో కళాభారతిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత రాజ్యాంగ సంరక్షణే బహుజనుల పంతం అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదాన్ని తీసుకురావాలనుకుంటున్న కలలు కలలుగానే మిగిలిపోతాయని తెలిపారు. కంచె ఐలయ్య లాంటి మేధావులు బయటకు వచ్చి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నారని కోరుకుంటున్నట్లు తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలోనే 42 శాతం రిజర్వేషన్ అమలు మొదలు పెడుతున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో మనమందరం ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి సత్తా చాటాలని బహుజనులందరూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కామారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్న బహుజన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎస్సీ బీసీ,ఎస్టీ,మైనార్టీల హక్కుల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే,బాబాసాహెబ్ అంబేద్కర్ పెరియార్ రామస్వామిలాంటి మహానుభావుల ఆశయాలను కొనసాగిద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించి పెట్టిన హక్కులు రిజర్వేషన్లు నేడు ప్రమాదంలోకి నెట్టబడుతున్నాయన్నారు.మన హక్కుల కోసం నిలబడి కొట్లాడవలిసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్య రాజకీయ సాంఘిక,ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు బీసీ ఎస్టీ, ఎస్సీ మైనార్టీలమైన అందరం ఒక్కటై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి మన రాజ్యాంగాన్ని కాపాడుకుందామన్నారు.

# ప్రాణం తీసిన ఈత సరదా..మూసీలో బీటెక్ విద్యార్థి గల్లంతు





**రాజేంద్రనగర్,జులై27(సూర్యరేఖ)** సరదాగా ఈత కొట్టేందుకు స్నేహితులతో కలిసి వచ్చిన ఓ బిటెక్ విద్యార్థి మూసినది ఈసా కాలువ మొండి కత్వలో గల్లంతయ్యడు.ఈ సంఘటన ఆదివారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పర్ పల్లి మొండికత్వ అలుగు ప్రాంతంలో మూసినది కల్వర్టు వద్ద జరిగింది.ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో కథనం ప్రకారం..జీడిమెట్ల జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన ప్రైవేటు ఉద్యోగి రవీందర్ రెడ్డి కుమారుడు,వీజేఐటీలో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్న అక్షిత్ రెడ్డి (20) స్నేహితులైన రోహిత్, పవన్,అనిల్ తో కలసి మూసి నదిలో సరదాగా ఈత కొట్టేందుకు వచ్చారు.ఈక్రమలో బిటెక్ మూడో ఏడాది చదువుతున్న అక్షిత్ రెడ్డి ఈత కొడుతూ నీటిలో మునిగిపోయాడు. స్నేహితులు పవన్,అనిల్,రోహిత్ అతడిని కాపాడే యత్నం చేసిన మునిగి పోయాడు.పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో సిబ్బందితో అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు.రాజేంద్రనగర్ పోలీసులు,డీఆర్ఎఫ్ సిబ్బంది సాయంత్రం వరకు గాలింపు చర్యలు చేపట్టారు.ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**యువత మొండి కత్వ వైపు వెళ్లకూడదు :ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో**

జనచైతన్య వాటర్ ఫాల్స్ అంటు ప్రచారంలో ఉన్న ఈసా కాలువ పై గల మొండి కత్వ వద్దకు యువత వెళ్లకూడదని రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు.మొండి కత్వ ప్రాంతం ప్రమాదకరంగా ఉందన్నారు.ఈసా కాలువ మధ్యలోనుంచి ఉన్న గోడ పైనుంచి నీరు ప్రవహిస్తు టుందని, అ గోడపై నడిచి వెళ్లే సమయంలో పాకురుకు కాలు జారీ పడిపోయే ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయన్నారు.గోడపై గడ్డి మొలచి చాలా ప్రమాదకరంగా ఉందని,ఇటు వైపు యువత ఎవ్వరు రావద్దన్నారు. అక్షిత్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామన్నారు.

**రేపు హాస్టల్ కు వెళ్ళాల్సి ఉండే..అక్షిత్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి**

తన కొడుకు సోమవారం హాస్టల్ కు వెళ్లాల్సి ఉండే. ఉదయం పడుకొని ఉంటే పదిన్నర గంటలకు స్నేహితులు వచ్చి పక్కనే ఉన్న పార్కులో ఆడుకుందాం అని తీసుకెళ్లారు.మధ్యాహ్నం రెండున్నర గంటలకు రాజేంద్రనగర్ పోలీసులు ఫోన్ చేసి మీ కొడుకు చెరువులో పడ్డాడని సమాచారం ఇచ్చారు.ఒక్కడే కొడుకు ఇలా అవుతుందని అనుకోలేదు.సాయంత్రం షాపింగ్ కు వెళ్దామని చెప్పాను.ఇలా జరుగుతుందని ఊహించలేదు.

**ఁప్రతి సంవత్సరం మొండి కత్వలో పడి గల్లంతౌతున్న యువకులు..**

వర్షాలు పడినప్పుడు జనచైతన్య వెంచర్ వద్ద ఈసా వాగుపై ఉన్న మొండికత్వ వద్ద ఒక్కరు లేదా ఇద్దరు పడి గల్లంతై మరణిస్తున్నారు.గత ఏడాది సులేమాన్ నగర్ కు చెందిన ఓ యవకుడు చేపలు పట్టడానికి వచ్చి మొండి కత్వ వద్ద గల్లంతై మరుసటి రోజు శవమై తేలాడు.అంతకు ముందు సంవత్సరం బుద్వేల్ కు చెందిన ఓ యువకుడు మొండి కత్వ వద్ద ఈత కోసం దిగి అక్కడ ఉన్న బురదలో చిక్కుకుని మరణించాడు.

## మీది ప్రజా ప్రభుత్వం కాదు.. ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం




**హైదరాబాద్ :** కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు.. ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం అని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే ఇంత భయమైనప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని పాలన చేయవచ్చు కదా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం. మీ కాంగ్రెస్ పాలన చూసి తెలంగాణలో పెళ్లయిన జంటలు పిల్లలను కనడానికి కూడా జంకుతున్నరు. ఇప్పటికే కన్న బిడ్డలను మీ బదులకు పంపడానికి భయపడుతున్నరు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. మీరు మాత్రం ఇవేమీ పట్టనట్టుగా మా భావితరాల భవిష్యత్తును బొంద పెట్టి 'ఆంధ్ర' బీజేపీ కాంట్రాక్టర్ సీయం రమేష్ తో కలసి భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తమంటున్నరు! కేవలం మీ నలుగురు అన్నదమ్ముల భవిష్యత్ బాగుంటే చాలా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

## మానకొండూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గోల్డెన్ జూబ్లీ ఉత్సవంలో పూర్వ విద్యార్థుల సంబురాలు**



**మానకొండూర్ :** 50 ఏండ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు ఒకచోట గుమిగుడి వారి చిన్ననాటి మధురస్మృతులను నెమరేసుకున్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో 1975-76 సంవత్సరం పదవ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ముంజంపల్లి ఆత్మీయ సమ్మేళన కార్య క్రమాన్ని నిర్వహించారు. మొదటగా ప్రాంగణానికి చేరుకున్న వారందరూ కలిసి సరస్వతీ ప్రార్థన చేసి, పరిచయాన్ని కార్యక్రమాన్ని చేశారు. నాటి మిత్రులు కొందరు మరణించినందున వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. నాటి మరువలేని మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆపదలో ఉండే వారి కుటుంబాలకు అండగా ఉండాలని, వారిని కాపాడుకునే బాధ్యతను మనమే చేపట్టాలని ప్రతిన భూనారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు సింగిరెడ్డి ఎల్లారెడ్డి, వేదవాణి, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

## వడ్డీతో కలిసి రూ.22 కోట్లు అప్పు చెల్లించినా.. చంపుతామంటున్నారు!

**అప్పు చెల్లించినా చంపుతామని బెదిరిస్తున్నారు**

**మోకిల పీఎస్‌లో బాధితుడి ఫిర్యాదు**



**హైదరాబాద్:** తీసుకున్న అప్పు వడ్డీతో సహా చెల్లించినప్పటికీ తన భూమిని రిజిస్ట్రేషన్ చేయకపోగా చంపుతామంటూ బెదిరిస్తున్నారని ఓ వ్యక్తి శనివారం మోకిల పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మోకిలకు చెందిన ఫరీద్ కుటుంబ అవసరాల నిమిత్తం 2021లో తన భూమిని హైదరాబాద్‌కి చెందిన సునీల్ కుమార్‌అహుజా, అశీ అహుజాలకు రిజిస్ట్రేషన్(తాకట్టు) చేసి, రూ.17 కోట్లు అప్పుగా తీసుకున్నాడు. 2022 డిసెంబర్‌లో వడ్డీతో కలిసి రూ.22 కోట్లు చెల్లించాడు. అనంతరం భూమిని తిరిగి రిజిస్ట్రేషన్ చేయాలని కోరగా కాలయాపన చేస్తూ వచ్చారు. కాగా మొదటి నుంచి ఫరీద్ భూమి కబ్జాలో ఉన్నాడు. ఈ క్రమంలో శుక్రవారం సునీల్, అశీష్ భూమి వద్దకు చేరుకుని అతనితో గొడవ పడ్డారు. ఫొటోలు, వీడియోలు తీస్తూ చంపేస్తామని బెదిరించారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వీరబాబు తెలిపారు.

## కరీంనగర్ అట్టహాసంగా అభిషేకాలు



**కమాన్పొరస్తా :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్ నగర్ హరిహర క్షేత్రంలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ఉదయం గణపతి హెూమం అనంతరం 108 కలశాలతో అయ్యప్ప స్వామి, శ్రీ సీతారామచంద్ర స్వాముల ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంగళంపల్లి రాజేశ్వర శర్మ, డింగరి చాణక్య, శ్రీనివాస శర్మ, మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యాగండ్ల అనిల్ కుమార్ గౌడ్, దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే కాంతరెడ్డి పాల్గొని పూజల్లో భాగస్వాములయ్యారు. ఇక్కడ ధర్మకర్తల మండలి సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్, కవిత, కృష్ణ, ఆనంద రెడ్డి, సిబ్బంది, నాయకులు పొన్నం శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజినెస్

# మార్క్ మామతో జతకట్టిన మాస్టర్ మైండ్




ఏఐ యుగం మొదలైన తర్వాత మారుమోగిపోయిన పేరు చాట్ జీపీటీ. అది చేస్తున్న చిన్నపాటి పనులకే ఆశ్చర్యపోతుంటే.. భవిష్యత్తులో అది ఊహించని విధంగా పనిచేస్తుందని టెక్ నిపుణులు అంటున్నారు. అయితే సోషల్ మీడియాలో రారాజుగా ఉన్న మెటా అధినేత మార్క్ జూకర్‌బర్గ్ సైతం ఏఐదే భవిష్యత్తు అని అర్థం చేసుకున్నాడు. మెటా ఏఐని కూడా లాంచ్ చేశాడు. దాన్ని మరింత తీర్చిదిద్దేందుకు ఓ మాస్టర్ మైండ్‌ను తన కంపెనీలోకి తీసుకొచ్చాడు. అతనెవరో కాదు చాట్ జీపీటీ కో క్రియేటర్ షెంగ్జియా జావో. ఇతను తాజాగా మెటా ప్లాట్‌ఫామ్స్ సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌కు చీఫ్ సైంటిస్ట్‌గా నియమితుడయ్యాడు. ఈ పాత్రలో షెంగ్జియా నాతో, అలెక్స్‌తో నేరుగా కలిసి మా కొత్త ల్యాబ్ కోసం పరిశోధన ఎజెండా, శాస్త్రీయ దిశను నిర్దేశిస్తారు అని జుకర్‌బర్గ్ థ్రెడ్స్ పోస్ట్‌లో మెటా చీఫ్ ఆఫీసర్ అలెగ్జాండర్ వాంగ్‌ను ప్రస్తావిస్తూ పేర్కొన్నాడు. ఇటీవలి వారాల్లో ఓపెన్‌ఏఐ నుండి మెటాకు మారిన అనేక మంది పరిశోధకులలో ఆయన ఒకరు, అధునాతన అంతరాన్ని తగ్గించడానికి జుకర్‌బర్గ్ ప్రత్యర్థుల నుండి దూకుడుగా నియామకాలు తీసుకుంటున్నందున విస్తృత ప్రతిభ ఆయుధ పోటీలో భాగంగా మారింది. మెటా అగ్రశ్రేణి పరిశోధకులను ఆకర్షించడానికి సిలికాన్ వ్యాలీ అత్యంత లాభదాయకమైన వేతన ప్యాకేజీలు, అద్భుతమైన స్టార్టప్ ఒప్పందాలను అందిస్తోంది. ఈ వ్యూహం దాని లామా 4 మోడల్ పేలవమైన పనితీరును అనుసరిస్తుంది. మెటా తన లామా మోడల్స్, దీర్ఘకాలిక కృత్రిమ జనరల్ ఇంటెలిజెన్స్ ఆశయాలపై పనిని ఏకీకృతం చేయడానికి ఇటీవల సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌ను ప్రారంభించింది. డీప్ లెర్నింగ్ మార్గదర్శకుడు యాన్ లెకున్ నేతృత్వంలోని మెటా స్థాపించబడిన పరిశోధన విభాగం నుండి విడిగా పనిచేసే ల్యాబ్‌కు జావో సహ వ్యవస్థాపకుడు. మెటా "కంప్లీట్ జనరల్ ఇంటెలిజెన్స్"ని నిర్మించడం, దాని పనిని ఓపెన్ సోర్స్‌గా విడుదల చేయడం లక్ష్యంగా పెట్టుకుందని జుకర్‌బర్గ్ అన్నారు. ఈ వ్యూహం కమ్యూనిటీలో ప్రశంసలు అందుకోవడతో పాటు ఆందోళనను పెంచింది. అయితే జావో రాకతో భవిష్యత్తులో చాట్‌జీపీటీకి మెటా కళ్లెం వేస్తుందని టెక్ నిపుణులు భావిస్తున్నారు.

# వాన పడితే వావ్!

## ఈ గ్యాడ్జెట్స్ ఉంటే రెయిన్ టెన్షన్ ఉండదిక..

వాన పడితే చాయ్, పకోడీతో 'వావ్' అనాలా? లేదా తడి బట్టల టెన్షన్‌తో 'ఓహ్ నో!' అనాలా?. ఇప్పుడు వావ్ మాత్రమే అనిపించేలా, వాన తెచ్చే టెన్షన్‌కి బై.. బై చెప్పే గాడ్జెట్స్ వచ్చేశాయి. అవే ఇవి.

**ఇంట్లోనే ఆరేసేయ్!**

ఇంట్లో బట్టలు ఆరేయడానికి చోటు లేదు, బయట గాలి లేదు, లాండ్రీకి వేసేందుకు టైమ్ లేదు.. ఇలా వానాకాలంలో బట్టలు అన్నవే బాధగా మారిపోయాయా? కూల్! ఇప్పుడు మార్కెట్లోకి చిటికెలోనే దుస్తులను ఆరబెట్టే అద్భుతమైన పరికరం వచ్చేసింది. పేరు 'ఎక్స్‌ప్రెస్ డ్రైయర్ ఔరెట్ ప్రో మ్యాక్స్'. చిన్న బాటిల్ సైజులో ఉండే ఈ పరికరం, ఒకేసారి నాలుగు పెద్ద దుస్తులను ఆరబెట్టగలదు. అంతేకాదు, దీనిని ఆన్ చేసుకుంటే, ఇందులోంచి వెలువడే అల్ట్రావయొలెట్ కాంతి దుస్తులపై ఉండే సూక్ష్మజీవులను నిర్మూలిస్తుంది. దీని వల్ల దుస్తుల మురుగు వాసన తొలగి, అచ్చం బయట ఎండలో ఆరవేసినంత శుభ్రంగా తయారవుతాయి. పవర్ ఆన్‌చేసి, ఒక్కసారి టైమర్ పెడితే, పని అయిపోగానే ఆదే ఆగిపోతుంది. ఈ డ్రైయర్‌ను మడతపెట్టి సూట్‌కేస్‌లో పెట్టుకోవచ్చు కూడా. దీని ధర రూ. 4,712.

**కవర్ వేసి కూల్‌గా నడవండి**

వర్షం రాగానే చాలామంది హెల్మెట్, గొడుగు, రెయిన్ కోట్



వేసుకొని ఫుల్ ప్రొటెక్షన్ మోడ్‌లోకి వెళ్తారు. ముఖం తడవదు, జుట్టు తడవదు కాని, చెప్పులు? కొత్తగా కొన్న బ్రాండెడ్ షూస్ బురదలో మునిగి, మురికి నీళ్లలో నానిపోయి, ఇంట్లోకి అడుగు పెట్టే సరికి వాసనతో బరువెక్కిపోతుంటాయి. ఇప్పుడు ఆ బాధకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు మార్కెట్‌లోకి వచ్చాయి వాటర్‌ప్రూఫ్ షూ కవర్స్. పీవీసీ మెటీరియల్‌తో తయారైన ఇవి జిప్పర్, డ్రాస్ట్రింగ్ డిజైన్‌లతో షూస్‌కి నాలుగు వైపులా కవచంలా ఉంటాయి. వర్షం, మంచు, మట్టి, బురద నుంచి రక్షణ ఇస్తాయి. నాన్‌స్లిప్ సోల్ వల్ల వీటితో నడిచేటప్పుడు జారిపోయే ప్రమాదం ఉండదు. వీటిని మడతపెట్టి పాకెట్‌లో వేసుకోవచ్చు. ధర వివిధ కంపెనీలను బట్టి రూ. 200 నుంచి రూ. 1000 వరకు ఉంటుంది.

**సురక్షితమైన వెలుగు సువాసనతో**

వర్షం వచ్చినప్పుడల్లా పవర్ కట్ కామన్! టీవీ ఆగిపోతుంది, ఫ్యాన్ ఆగిపోతుంది, ఇల్లంతా చీకటి కమ్మేస్తుంది. అప్పుడు మనం క్యాండిల్స్ వెలిగిస్తాం. అది మామూలు క్యాండిల్ అయితే, చేతుల మీద కరిగిన మైనం పడి మండుతుంది. గాజు జార్‌లో ఉన్న క్యాండిల్ చీకట్లో పగిలిపోతుంది. అందుకే, ఇలాంటి సమయాల్లో నిజంగా పనికొచ్చేవి మామూలు క్యాండిల్స్ కాదు, 'సాండ్ వాక్స్ క్యాండిల్స్'. ఈ క్యాండిల్ వాక్స్ మామూలు వాక్స్ కాదు. సువాసనతో కూడిన పౌడర్ వాక్స్. ఇది రీఫిల్లబుల్, నాన్ టాక్సిక్. చేతులపై కరిగి పడదు, పొగతో చికాకు పెట్టదు. మీకు ఇష్టమైన గిన్నెలో వేసుకుని, అందులో ఒత్తి పెట్టి వెలిగించుకోవచ్చు. ఇలా ఎన్నిసార్లయినా ఒత్తి తీసి మళ్లీ వాడుకోవచ్చు. ధర. రూ.309 మాత్రమే!

# బెంగళూరులో వర్క్ ఫ్రమ్ హౌమ్? పరిశీలిస్తున్న ఐటీ సంస్థలు

దేశ ఐటీ రాజధానిగా పిలిచే బెంగళూరు మహా నగరంలో ట్రాఫిక్ తిప్పలు అన్నీ ఇన్నీ కావు. నాలుగైదు కిలోమీటర్ల ప్రయాణానికే గంటలకొద్దీ సమయం పడుతోంది. నగరంలో ట్రాఫిక్ తగ్గించడానికి ముఖ్యంగా రద్దీగా ఉండే ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వెంబడి దీర్ఘకాలిక ట్రాఫిక్ ఇబ్బందులను పరిష్కరించడానికి నగర ట్రాఫిక్ పోలీసులు కొత్త ఆలోచనను ప్రతిపాదించారు. బుధవారాల్లో వర్క్ ఫ్రమ్ హౌమ్ (డబ్ల్యూఎఫ్హెచ్) అమలు చేయాలని అక్కడి ఐటీ సంస్థలకు సూచించారు.

**ఎడతెగని ట్రాఫిక్**

బెంగళూరు ట్రాఫిక్ పరిస్థితి చాలా కాలంగా నగరవాసులకు, ప్రయాణికులకు చిరాకు తెప్పిస్తోంది. బెంగళూరులో ట్రాఫిక్ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని 'ఎక్స్'లో ఓ యూజర్ వ్యాఖ్యానించారు. 'నేను ఇంటి నుంచి ఉదయం 9 లేదా 9:30 గంటలకు బయలుదేరితే ఏ 12 గంటలకో ఆఫీసు చేరుకుంటాన్నాను. ఇది కేవలం 6 కిలోమీటర్ల ప్రయాణం మాత్రమే! నాకు సొంత కారు ఉన్నా ట్రాఫిక్‌కు భయపడి దాన్ని బయటకు తీసే ఆలోచన కూడా చేయడం లేదు. ఏ ఉబెర్ లాంటిదో బుక్ చేసుకోవాల్సి వస్తోంది. రద్దీ సమయాల్లో వాళ్లు ఒక్కో రైడ్‌కు రూ .500%-%రూ .600 తీసుకుంటు



న్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 'అదృష్టవశాత్తూ మా ఆఫీస్‌లో హైబ్రిడ్ విధానం అనుసరిస్తున్నారు. కానీ ఆఫీస్‌కు బయలుదేరినప్పుడు ఈ గందరగోళాన్ని అనుభవించాల్సి ఉంటుంది. ఇది పనిచేసే ఉత్సాహాన్ని హరిస్తుంది. ఎవరోఒకరు ట్రాఫిక్ లో ఇరుక్కోవడం వల్ల చాలాసార్లు మీటింగ్‌లు వాయిదా వేసుకోవాల్సి వస్తోంది. ఆఫీస్‌కి 1-2 కిలోమీటర్ల పరిధిలో నివసించే సహోద్యోగులు కూడా క్యాబ్‌లలో వచ్చి ఆ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడం ఎందుకని నడిచి వస్తున్నారు. బెంగళూరు లాంటి నగరానికి ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు' అని పేర్కొన్నారు. పలు ప్రధాన ఐటీ పార్కులు, కంపెనీలకు నిలయమైన ఓఆర్ ఆర్ పై ఒత్తిడిని తగ్గించే చర్యల్లో భాగంగానే ఈ ప్రతిపాదిత డబ్ల్యూఎఫ్ హెచ్ ప్రణాళికను రూపొందించినట్లు ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని జాయింట్ కమిషనర్ ఆఫ్ ట్రాఫిక్ కార్తీక్ రెడ్డి తెలిపారు. ఈ ఒత్తిడిని తగ్గించడానికి కంపెనీలు ఉదయం 7.30 గంటలకే పనివేళలను ప్రారంభించాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వారం మధ్యలో అంటే బుధవారం వర్క్‌ఫ్రమ్ హౌమ్ అమలు చేయాలని ట్రాఫిక్ అధికారులు సిఫార్సు చేస్తున్నారు. ట్రాఫిక్ విభాగం, బీబీఎంపీ (నగర కార్పొరేషన్), బీఎంటీసీ (బస్ సర్వీస్), ఐటీ రంగానికి చెందిన కీలక భాగస్వాములతో కూడిన సంయుక్త సమావేశంలో ఈ ప్రతిపాదనలపై చర్చించారు. ఓఆర్ ఆర్ వెంబడి పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను వేగవంతం చేయడం, ప్రత్యేక బస్ బేల ఏర్పాటు, ప్రధాన టెక్ పార్కుల మధ్య కనెక్టివిటీని మెరుగుపరచడం సహా అత్యవసర మౌలిక సదుపాయాల అప్ గ్రేడ్ లపై సమావేశంలో చర్చించారు. ఈ ప్రతిపాదనలపై ఐటీ కంపెనీలు కూడా పరిశీలిస్తున్నాయి. ఇది అమల్లోకి వస్తే వారంలో ఒక్కరోజైనా నగరంలో ఎంతో కొంత ట్రాఫిక్ తగ్గే అవకాశం ఉంది.

# అది సెమీఫైనల్ అయినా.. పాకిస్థాన్‌తో ఆడే ప్రసక్తే లేదు!

ఈ ఏడాది ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయనే వార్తల నేపథ్యంలో మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ మరోసారి తన వైఖరిని వ్యక్తం చేశాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ పాక్‌తో క్రికెట్ ఆడే ప్రసక్తే లేదని గబ్బర్ తెలిపాడు. ఒకవేళ అది వరల్డ్ ఛాంపియన్స్ లీగ్ ఆఫ్ లెజెండ్స్ సెమీ ఫైనల్ అయినా సరే నేను ఆడను. లీగ్ మ్యాచ్ తరహాలోనే బాయ్‌కాట్ చేస్తాను అని ధావన్ వెల్లడించాడు. పహల్గాంలో ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలతో భారత్, పాక్‌ల మధ్య క్రికెట్ సంబంధాలపై అనిశ్చితి కొనసాగుతోంది. ఐసీసీ టోర్నీల్లో మాత్రమే ఆడేందుకు ఇరుబోర్డులు అంగీకరిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో టీమిండియా మాజీ ఆటగాళ్లు మాత్రం దాయాది జట్టుతో మ్యా్చ ఆడేందుకు ససేమిరా అంటున్నారు. వరల్డ్ ఛాంపియన్స్ లీగ్ ఆఫ్ లెజెండ్స్‌లో భాగంగా జూలై 20 ఆదివారం జరగాల్సిన మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేశారు. ఇకపై కూడా అదే



రిపీట్ అవుతుందని అంటున్నాడు ధావన్. చిరకాల ప్రత్యర్థులు సెమీస్ చేరితే అప్పుడు ఏం చేస్తారు? అని మీడియా ప్రశ్నించగా.. గబ్బర్ మాత్రం తన నిర్ణయం మార్చుకోనని స్పష్టం చేశాడు. 'బ్రదర్.. నువ్వు ఈ ప్రశ్న సరైన ప్రదేశంలో అడగడం లేదు. నేను సమాధానం ఇస్తానేమోనని సరే పదే పదే అడుగుతున్నావు. ఇది వరకూ మ్యాచ్‌లో నేను ఆడలేదు. ఇకపై కూడా అదే జరుగుతుంది' అని ధావన్ కుండబద్దలు కొట్టినట్టు చెప్పాడు. లీగ్ దశలో పాక్‌తో ఆడబోమని మాజీలు యువరాజ్ సింగ్, సురేశ్ రైనా, హర్భజన్ సింగ్‌లు ఐసీసీకి తెలిపిన విషయం తెలిసిందే. ప్రస్తుతం డబ్ల్యూసీఎల్‌ఎల్‌లో భారత్ రెండు ఓటములతో అట్టడుగున ఉంది. సెమీస్ చేరాలంటే తదుపరి రెండు మ్యాచుల్లో ఇంగ్లండ్, వెస్టిండీస్‌లపై గెలుపొందాలి. టాప్‌లో కొనసాగుతున్న పాక్ సెమీ ఫైనల్ చేరడం దాదాపు ఖాయమే. టీమిండియా ఛాంపియన్స్ గనుక చివరి రెండు మ్యాచుల్లో విజయంతో ముందంజ వేస్తే%ొ% దాయాదుల మధ్య సెమీస్ ఫైట్ జరిగే అవకాశముంది.

## స్పోర్ట్స్

# పీకల్లోతు కష్టాల్లో టీమిండియా.. నిలబడిందా అద్భుతమే!



మాంచెస్టర్ టెస్ట్‌లో టీమిండియా పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. చివరి రోజు భారత్ తొలి సెషన్‌లోనే ఓవర్‌నైట్ బ్యాటర్లు కేఎల్ రాహుల్ (90), శుభ్‌మన్ గిల్ (103) వికెట్లు కోల్పోయింది. ఆట ప్రారంభమైన కొద్ది సేపటికే కేఎల్ రాహుల్ ఔటయ్యాడు. బెన్ స్టోక్స్ అద్భుతమైన బంతితో రాహుల్‌ను ఎల్బీడబ్ల్యూ చేశాడు. రికార్డు సెంచరీ పూర్తి చేసిన వెంటనే శుభ్‌మన్ గిల్ కూడా పెవిలియన్‌కు చేరాడు. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో వికెట్‌కీపర్ జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి గిల్ నాలుగో వికెట్‌గా (222 పరుగుల వద్ద) వెనుదిరిగాడు. లంచ్ విరామం సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్ల నష్టానికి 223 పరుగులు చేసి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ఇంకా 88 పరుగులు వెనుక?పడి ఉంది. సుందర్ (21), రవీంద్ర జడేజా క్రీజ్‌లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో భారత్ గట్టెక్కడం దాదాపుగా అసాధ్యమనే చెప్పాలి. ఇంకా రెండు సెషన్ల ఆట మిగిలి ఉండగా.. భారత్ 6 వికెట్లను నిలుపుకోవాలి. సుందర్, జడేజా తర్వాత పంత్ బ్యాటింగ్‌కు వస్తాడని తెలుస్తుంది. ఈ ముగ్గురు ఔటైతే భారత్ ఖేల్ ఖతం అయినట్లే. ఈ మ్యాచ్‌లో ఓడితే భారత్ సిరీస్‌ను కూడా కోల్పోతుంది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఈ మ్యాచ్‌ను భారత్ డ్రా చేసుకునే అవకాశం లేదు.

**స్కోర్ వివరాలు..**

భారత్ తొలి ఇన్నింగ్స్- 358 ఆలౌట్ (సాయి సుదర్శన్ 61, జైస్వాల్ 58, పంత్ 54, స్టోక్స్ 5/72)

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్- 669 ఆలౌట్ (రూట్ 150, స్టోక్స్ 141, రవీంద్ర జడేజా 4/143)

భారత్ రెండో ఇన్నింగ్స్- 223/4 (ఐదో రోజు లంచ్ విరామం సమయానికి)

# కెప్టెన్‌గా ఒకే సిరీస్‌లో అత్యధిక స్కోర్.. చరిత్ర సృష్టించిన గిల్

భారత టెస్టు జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలి సిరీస్‌లోనే రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. బర్మింగ్‌హామ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో కదం తొక్కి సంచలనం సృష్టించిన గిల్.. మరో రికార్డు నెలకొల్పాడు. మాంచెస్టర్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో జట్టును గట్టెక్కించే ఇన్నింగ్స్ ఆడుతున్న సారథి.. 700 రన్స్‌తో చరిత్రకెక్కాడు. ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక రన్స్ కొట్టిన మొట్ట మొదటి భారత కెప్టెన్‌గా గిల్ అవతరించాడు. ఆటగాడిగా చూస్తే.. ఈ ఘనత సాధించినా నాలుగో ఇండియన్‌గా రికార్డు తన పేరిట రాసుకున్నాడీ యువ నాయకుడు. మాంచెస్టర్ టెస్టులో పీకల్లోతు కష్టాల్లో పడిన జట్టును ఆదుకునే పనిలో పడిన గిల్ అర్ధ శతకంతో రాణించాడు. ఈ సిరీస్‌లో 700 పరుగులకు చేరువైన అతడు.. లెజెండ్ సునీల్ గవాస్కర్ రికార్డు బద్ధలు కొట్టాడు. ఇక కెప్టెన్‌గా ఏడొందలకు పైగా రన్స్ చేసిన దిగ్గజాల సరసన నిలిచాడు గిల్. అతడి కంటే ముందు డాన్ బ్రాడ్‌మన్ గ్యారీఫీల్డ్ సోబర్స్, గ్రెగ్ ఛాపెల్, డేవిడ్ గోవర్, గ్రాహమ్ గూచ్, గ్రేమ్ స్మిత్‌లు ఈ మైలురాయిని సాధించారు.

ఒకే సిరీస్‌లో ఏడొందలు కొట్టిన భారత క్రికెటర్లు ఎవరంటే..?

సునీల్ గవాస్కర్ - వెస్టిండీస్‌పై 1971లో 774 పరుగులు.

సునీల్ గవాస్కర్ - వెస్టిండీస్‌పై 1978/79లో 732 పరుగులు.

యశస్వీ జైస్వాల్ - ఇంగ్లండ్‌పై 2024లో 712 రన్స్.

శుభ్‌మన్ గిల్ - ఇంగ్లండ్‌పై 2025 అండర్సన్ %-% టెండూల్కర్ ట్రోఫీలో..





# కింగ్‌డమ్‌పై రష్మిక ట్వీట్.. ముద్దు పేరుతో విజయ్ దేవరకొండ రిప్లై!

గతేడాది పుష్ప-2తో బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్న ముద్దుగుమ్మ రష్మిక మందన్నా. ఈ ఏడాది కూడా ఛావా మూవీతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టేసింది. వరుస సినిమాలతో రష్మిక దూసుకెళ్తోంది. ఇటీవలే కుబేరా మూవీతో మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. త్వరలోనే ఆమె నటించిన ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రం థియేటర్లలో సందడి చేయనుంది. ఆ తర్వాత లేడీ ఓరియంటెడ్ మూవీలో కనిపించనుంది. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే శ్రీవల్లికి టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌పై చాలాసార్లు వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా విజయ్‌తో జంటగా నటించిన డియర్ కామ్రేడ్ మూవీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో మరోసారి ఈ జంట డేటింగ్ గురించి చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే రష్మిక.. విజయ్ దేవరకొండ కింగ్‌డమ్ చిత్రాన్ని ఉద్దేశించి చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. కింగ్‌డమ్ ట్రైలర్‌ను విజయ్ దేవరకొండ పోస్ట్ చేయగా.. ఆ ట్వీట్‌కు రిప్లై ఇచ్చింది. ఈ నెల 31వ తేదీ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా.. ఆ రోజు విజయ్ దేవరకొండ ఫైర్ చూడాలని ఉందంటూ పోస్ట్ చేసింది. గౌతమ్ తిన్ననూరి, అనిరుధ్, విజయ్ దేవరకొండతో పాటు ముగ్గురు జీనియస్‌లు కలిసి సృష్టించిన చిత్రం కోసం ఎంతో ఆసక్తిగదా ఎదురు చూస్తున్నా అంటూ పోస్ట్ చేసింది. ఇది చూసిన విజయ్ దేవరకొండ సైతం రష్మికకు రిప్లై ఇచ్చాడు. రస్సీలు అంటూ లవ్ సింబల్‌తో పాటు ఎంజాయ్ ది కింగ్‌డమ్ అని ట్వీట్ చేశాడు. ఇది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# సోషల్ మీడియాలో పనిలేనోళ్ళు ఎక్కువయ్యారు

సోషల్ మీడియాలో తరచుగా సెలబ్రిటీలపై ట్రోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ట్రోలింగ్‌లు, ప్రతికూల వ్యాఖ్యలపై నటీనటులు అప్పుడప్పుడు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తునే ఉన్నారు. తాజాగా ఈ విషయంలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో వచ్చే అనవసర విమర్శలపై రకుల్ తనదైన శైలిలో ఘాటుగా స్పందించింది. రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. "సోషల్ మీడియా ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. దురదృష్టవశాత్తూ, మన దేశంలో చాలా మందికి ఎలాంటి పనిలేదు. వారందరికీ ఉచిత డేటా ప్లాన్‌లు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల, ఇతరుల జీవితాల గురించి కామెంట్స్ చేయడం తప్ప వారికి ఇంకేమీ పనిలేకుండా పోయింది" అని అన్నారు. కాగా రకుల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మరోవైపు రకుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సెలబ్రిటీలు ఎదుర్కొంటున్న వేధింపులు, ట్రోలింగ్‌కు అద్దం పడుతున్నాయి. ఉచిత డేటా ప్లాన్‌ల లభ్యత, స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడం వల్ల ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు సులభంగా చేరువయ్యారని, అయితే దీనిని దుర్వినియోగం చేసే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని ఆమె పరోక్షంగా అభిప్రాయపడ్డారు.





## ఏంటి సడెన్‌గా పెద్ది షూటింగ్‌కి బ్రేక్ ఇచ్చారు.. కారణాలు ఏంటంటే!

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో, 'ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. 'గేమ్ ఛేంజర్' చిత్రంతో నిరాశ చెందిన అభిమానులు ఇప్పుడు ఈ కొత్త సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. 'రంగస్థలం' తరహాలో మాస్, రా లుక్‌లో చెర్రీ కనిపించడంతో పాటు ఫస్ట్ లుక్, గ్లింప్స్‌తో సినిమాపై క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా రామ్‌చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ రామ్‌చరణ్‌కు జోడిగా నటిస్తోంది. ఇది రామ్ చరణ్‌తో చేస్తున్న తొలి తెలుగు సినిమా కావడంతో , ఈ కాంబోపై మంచి హైప్ ఏర్పడింది. తెరవెనుక బుచ్చిబాబు జెట్ స్పీడ్‌తో పని చేస్తున్నారు. ఇప్పటి వరకు సినిమాకు సంబంధించి 50 శాతం పైగా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులో వేసిన భారీ సెట్‌లో యాక్షన్ సీన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో చరణ్, జాన్వీ ఇద్దరూ పాల్గొంటున్నారు. షూటింగ్ బ్రేక్ సమయంలో, బుచ్చిబాబు%-%జాన్వీ కలిసి హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో 'హరిహర వీరమల్లు' సినిమా వీక్షించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే అనూహ్యంగా తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా షూటింగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. యాక్షన్ ఎపిసోడ్ పూర్తిగా ఔట్‌డోర్‌లో చేస్తుండడంతో వాతావరణం సహకరించకపోవడం వలన బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. వర్షాలు తగ్గిన వెంటనే మళ్లీ షూటింగ్‌ను పునఃప్రారంభించనున్నట్లు సమాచారం. ఈ సినిమా ఉత్తరాంధ్ర విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఇందులో వచ్చే ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్, భారతీయ సినిమాలో ఇప్పటివరకు చూడనంత విజువల్ ట్రీట్‌గా ఉంటుందని తెలుస్తోంది. 'రంగస్థలం' కంటే ఇది చాలా గొప్పగా ఉంటుందని రామ్‌చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. తర్వాత సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నాడు. ఈ కాంబోలో వచ్చిన 'రంగస్థలం' ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. ఇకపోతే, చరణ్ ప్రస్తుతం మరో రెండు మూడు ప్రాజెక్టుల కోసం కథలు వింటున్నట్లు సమాచారం. మొత్తానికి 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు అయితే ఉన్నాయి.

# 'కింగ్‌డమ్' సినిమాతో మీ మనసులో స్థానం సంపాదించుకుంటా

టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న కింగ్ డమ్ సినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా జులై 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. దీంతో సినిమా ప్రమోషన్లలో స్పీడ్ పెంచారు మేకర్స్ .ఇందులో భాగంగా శనివారం (జులై 26) తిరుపతి వేదికగా కింగ్ డమ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. హీరో విజయ్ దేవరకొండ హీరోయిన్ భాగ్యశ్రీతో పాటు చిత్ర బృందమంతా ఈ వేడుకలో సందడి చేసింది. ఈ సందర్భంగా ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో కథానాయిక భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ, "నేను చేసింది ఒక్క సినిమానే అయినా.. మీరు నా మీద చూపిస్తున్న ప్రేమకు కృత్ఞతలు. దర్శకుడు గౌతమ్ గారు 'కింగ్‌డమ్' సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. విజయ్ దేవరకొండ గారికి తన వర్క్ పట్ల ఎంతో డెడికేషన్ ఉంటుంది. ఈ సినిమా కోసం విజయ్ పడిన కష్టాన్ని త్వరలో ప్రేక్షకులు స్క్రీన్ పై చూడబోతున్నారు. అనిరుధ్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. నాగవంశీ గారు ఒకే సమయంలో ఎన్నో సినిమాలు నిర్మిస్తున్నా.. ప్రతి సినిమాపై ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. జూలై 31న విడుదలవుతున్న 'కింగ్‌డమ్' మీ అందరికీ నచ్చుతుందని, మీ హృదయం లోపల నేను స్థానాన్ని సంపాదిస్తానని ఆశిస్తున్నాను." అన్నారు. కాగా ప్రమోషన్లలో భాగంగా కింగ్ డమ్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను సోమవారం (జూలై 28న) సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ యూసఫ్ గూడలోని పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించనున్నారు. . సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ ఈ సినిమాను సమర్పిస్తోంది. ఈ సినిమాలో మరో కీలక పాత్రలో సత్యదేవ్ నటించాడు. అనిరుధ్ అందించిన స్వరాలు ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలిచాయి.





# 'మహావతార్ నరసింహ' థియేటర్స్ హౌస్‌ఫుల్?

మహావతార్ నరసింహ' యానిమేటెడ్ చిత్రం ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైంది. మహా విష్ణువు దశావతారాల ఆధారంగా 'మహావతార్' సినిమాటిక్ యూనివర్స్ (ఎమ్.సి.యు) పేరుతో తొలి చిత్రంగా జులై 25న విడులైంది. క్లీమ్ ప్రొడక్షన్స్, ప్రఖ్యాత హొంబలే ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాలను పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన తొలి చిత్రం 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద మెప్పిస్తుంది. చాలాచోట్ల థియేటర్స్ కూడా హౌస్‌ఫుల్ అవుతున్నాయి. అయతే, హరిహర వీరమల్లు వల్ల పెద్దగా ఈ చిత్రానికి థియేటర్స్ దొరకలేదు. కానీ, మొదటిరోజునే మంచి టాక్ రావడంతో మెల్లిగా బాక్సాఫీస్ వద్ద జోరందుకుంటుంది. యానిమేటెడ్ రూపంలో తెరకెక్కిన భారతీయ చిత్రాలకు ఇంత పెద్ద మొత్తంలో కలెక్షన్స్ రావడం ఇదే మొదటిసారని సినిమా క్రిటిక్స్ చెబుతున్నారు. 'మహావతార్ నరసింహ' విడుదలైన మొదటిరోజు రూ. 1.75 కోట్ల నెట్ రాబట్టింది. రెండోరోజు రూ. 5.20 కోట్లు రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. రెండురోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 7 కోట్ల నెట్ కలెక్షన్స్‌తో రికార్డ్ క్రియేట్ చేసింది. ఇదే కలెక్షన్స్ గ్రాస్ పరంగా చూస్తే రూ. 10 కోట్ల వరకు రాబట్టినట్లు తెలుస్తోంది. అయితే, నేడు ఆదివారం కావడంతో బుక్‌మైషోలో ఏకంగా 3 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోయాయి. సినిమాకు మంచి టాక్ రావడంతో రోజురోజుకు టికెట్లు తెగడం పెరుగుతుందని చెప్పవచ్చు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో దాన్ని సక్రమంగా ఉపయోగించుకుంటే ఫలితం ఎలా ఉంటుంది అన్న దానికి తాజా నిదర్శనం 'మహావతార్ నరసింహ'. నరసింహ స్వామి, భక్త ప్రహ్లాదుడు ఇతివృత్తాలతో ఇంతకుముందు చాలా చిత్రాలు వచ్చాయి. ప్రేక్షకులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి కూడా. అదే ఇతిహాసంతో యానిమేషన్ అనే సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే నమ్ముకొని ఈ చిత్రాన్ని రూపొందించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,